# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

సోమవారం 18, సెప్టెంబర్ , 2023 16 పేజీలు


## కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



16లో.. చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

# రాచరిక పరిపాలన నుంచి ప్రజస్వామ్య దశలోకి





2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రష పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి దయాకర్‌రావుతోపాటు ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, సుహాసిని హాజరయ్యారు.

**జాతీయ సమైక్యతా దినోత్సవంలో మంత్రి దయాకర్‌రావు**

## పండుగ చేద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం



2 లో..

- ప్రకృతి గణపతి విగ్రహానికి జై
- మట్టి ప్రతిమలే పర్యావరణానికి రక్ష
- రసాయనిక విగ్రహాలతో వాతావరణ కాలుష్యం
- నేడు వినాయక చవితి పర్వదినం

భూపాలపల్లి, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను తెలుపుతూనే అధ్యాత్మిక భావాల వ్యాప్తికి కృషి చేస్తున్న వారి సంఖ్య రోజు రోజుకు ఏటా పెరిగిపోతున్నది. వినాయక చవితి పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుటకు నిర్వాహకుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది.

## మహాజాతర లోగా పనులు పూర్తి చేయాలి

రోడ్డు విస్తరణతో ప్రమాదాల నివారణ

ముమ్మరంగా సాగుతున్న హైవేరోడ్డు పనులు

శతాబ్దాల కాలానికి రోడ్డు వెడల్పుతో మెరుగైన రవాణా

30 కోట్లతో వేలాదిమంది ప్రజలకు రోడ్డు సౌకర్యం

హైవే పనులు ఏ విధంగా అపోహాలకు తావివ్వకుండా కలెక్టర్ ఆదేశం



2 లో..

మేడారం, ప్రభాతవార్త : ఈ రోడ్డు పనులు ప్రగతికి సోపానాలుగా నిలుస్తున్నాయి. శతాబ్దాల కాలంగా రోడ్డు విస్తరణ లేక ఇరుకుగా ఉండేది. వాహనాలు ఎదురుఎదురుగా వస్తే ప్రమాదాలు చోటుచేసుకునేది. శనివారం నుండి రోడ్డు పనులు ముమ్మరంగా చేస్తున్నారు. మట్టి తీసిన కందకాలలో కాంక్రీట్ పోసి రోలర్‌తో రోలింగ్ చేస్తూ పనులు సాగుతున్నాయి.

## ప్రజలకు పాలేరుగా పనిచేస్తున్నా



16వ పేజీలో...

**మోసం చేసే పార్టీలు కాంగ్రెస్, బిజెపిలు**

**కాంగ్రెస్ సభకు ఎవరూ పోవడం లేదు**

**బిఆర్ఎస్‌పై చేస్తున్న ఆరోపణలు నమ్మొద్దు**

నెల్లికుదురు, ప్రభాతవార్త : మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలకు అనుక్షణం అందుబాటులో ఉండి పాలేరుగా పనిచేస్తూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నా, కేసిఆర్ సంక్షేమాలు గడపగడపకు చేరుతున్నాయని రాబోవు ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో మూడో సారి గెలిచి మానుకోట గడ్డపై గులాబీ జెండా ఎగురవేయడానికి ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు



8లో..

భూపాలపల్లి, ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఎంపిక పోటీలు జరిగాయి.

# రాచరిక పరిపాలన నుంచి ప్రజస్వామ్య దశలోకి

(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం మంత్రి దయాకర్‌రావు గ్రామీణ స్వచ్ఛ సర్వేక్షన్-2023 జిల్లాస్థాయి అవార్డు గ్రహీతలకు జ్ఞాపిక, ప్రశంసాపత్రాలను అందచేసి సత్కరించారు. జిల్లాలో ఉత్తమంగా నిలిచిన 40గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులను అభినందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికి తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేశారు. చరిత్రలో 1948, సెప్టెంబరు 17 వ తేదీకి ఒక విశిష్టత ఉందని, 75సంవత్సరాల క్రితం ఇదేరోజున తెలంగాణ భారతదేశంలో అంతర్భాగంగా మారిందని, రాచరిక పరిపాలన నుంచి ప్రజస్వామ్య దశలోకి పరివర్తన చెందిందని అందుకే ఈసందర్భంగా జాతీయ సమక్యతా ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ఇటీవలనే భారత స్వాతంత్ర సభోత్సవాలను దేశంలో ఏ రాష్ట్రం నిర్వహించనంత ఘనంగా జరుపుకున్నామని, ప్రజలందరి గుండెల్లో దేశభక్తి భావన పెల్లుబికిలా 15రోజుల పాటు జరుపుకున్నామన్నారు. దానికి కొనసాగింపుగానే జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఆనాడు తెలంగాణలో సమస్త జనులు ఏకమై చేసిన పోరాట చరిత్రను వక్రీకరిస్తు ఆనాటి త్యాగధనుల ఆశయాలకు విరుద్ధంగా మతపిచ్చి మంటలు రేపాలని విచ్ఛిన్నకర శక్తులు కుట్రలు చేస్తున్నాయని, ఈ దశలో మనందరం అప్రమత్తంగా కుట్రలను తిప్పికొడదామన్నారు. వివేకంతో విద్వేషాన్ని ఓడిద్దామని, సకల జనుల విశ్వాసంతో తెలంగాణ సాధిస్తున్న అబివృద్ధిని ఇలాగే కొనసాగిస్తూ జాతయీ సమైక్యతా దినోత్సవ స్ఫూర్తితో జాతీ సమగ్రతను నిలబెట్టుకుంటు ప్రజల మధ్యఐక్యతను చెదరనివ్వకుండా కాపాడుకుందాం అన్నారు.



కార్యక్రమంలో ఆర్డీవో మురళీకృష్ణ, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, వార్డుసభ్యులు, గ్రామాల కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.









# పండుగ చేద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

(మొదటి పేజీ తరువాయి..)

పోటీ పడి సహజత్వంను మరచి రసాయనాలు, రంగులు, వివిధ రకాల ఆకారాల విగ్రహాలను ప్రతిష్ఠించటం మూలంగా పర్యావరణం దెబ్బతినటంతో పాటు నీరు కాలుష్యం అవుతోంది. నిమజ్జనం అనంతరం వివిధ ప్రదేశాల్లో వేయటం వలన రసాయనాల ప్రభావంతో వాతావరణం కలుషితం అవుతున్నట్లు పర్యావరణ వెత్తలు చెబుతున్నారు. ఈ నేపద్యంలో ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు రసాయనిక విగ్రహాలతో వాటిల్లుతున్న నష్టంపై అవగాహన కల్పించటంతో పాటు విస్తృత ప్రచారం చేపట్టడం జరుగుతున్నది. రసాయనిక పదార్థాలతో తయారు చేసిన విగ్రహాల మూలంగా పర్యావరణకు ముప్పు వాటిల్లుతుందని గుర్తించిన మెజార్టీ భక్తులు నేడు మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించుటకు ముందుకు వస్తున్నారు. విగ్రహాలను తయారు చేసే వారు సైతం రసాయనిక విగ్రహాల నిర్మాణంకు స్వస్తి పలికి మట్టి విగ్రహాలను తయారు పట్ల మొగ్గు చూపు తున్నారు. విఘ్నాలు తొలగించాలని సకల శుభాలు కలిగించే ఆది దేవుడు వినాయకుడు కావటంతో శుభాలు కలగాలని కోరుతూ ప్రతి ఏటా భాద్రపదశుద్ధ చవితి నాడు వినాయక పండుగను హిందువులు అత్యంత భక్తీ శ్రద్దలతో జరుపుకోవటం ఆనవాయితిగా మారింది. ఇందులో భాగంగా దేశంలోని పలు ప్రాంతాల్లో , ప్రతి వీధిలో మండపాలను ఏర్పాటు చేసుకోని వినాయకులను కొలువుదీరుతున్నారు. ఈ వేడుకలను 9 రోజుల పాటు పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం నిమజ్జనం చేస్తే పుణ్యం దక్కుతుందని భావించి భక్తులు ప్రతి ఏటా పండుగను నిర్వహించుకోవటం పరిపాటిగా మారింది. అంతే కాకుండా మట్టి విగ్రహాలను వాడటం వలన సంపూర్ణ ఫలం సిద్దిస్తుందని శాస్త్రాలు చెబుతుండటతో భక్తులు మట్టి విగ్రహాల వైపు మొగ్గు చూపుతున్నారు.

### ప్రకృతి....దైవత్వం......

ప్రకృతిలో దైవత్వం నిండి ఉంటుందని, ప్రకృతి నుండే వచ్చే మట్టిలో దేవుడు కొలువుంటారని భావించిన భక్తులు అట్టి మట్టితో విగ్రహాలను చేసినా, తాకటం వలన సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని భావిస్తున్నారు. చెరువులోని ఒండ్రు మట్టిని తగిలిన శరీరం, ప్రతిమను తయారు చేసిన చేతులు ఆరోగ్యంగా మారుతాయని పర్యావరణ వెత్తలు చెబుతున్నారు. ప్రకృతి వైద్యాలయంలో మట్టితో అనేక రోగాలను నయం చేయటం ఇందుకు తార్కాణంగా భావించవచ్చు. మట్టితో చేసిన ప్రతిమలను చెరువుల్లో వేయటం మూలంగా భూగర్భ జలాలు శుద్ధీకావటంతో పాటు అందరికి ఆది దేవుడైనా గణపతిని మట్టితో చేసిన విగ్రహాలను

పూజించటం వలన పాపాలు తొలగిపోతాయని భావిస్తారు. ఇదిగాక మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పూజించటం అనాదిగా వస్తున్నది. పూర్వం రోజులలో గ్రామీణ ప్రాంతాల్లో చెరువుల్లో దొరికే నల్లరేగడి మట్టిని విగ్రహ తయారీకి వాడటం జరిగేది. అందమైన రూపంలో తీర్చిదిద్దిన విగ్రహాలు 41 రోజుల వరకు నిలకడగా, దృడంగా ఉండేవని పూర్వికులు చెబుతున్నారు. నల్లరేగడి మట్టితో తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించిన అనంతరం 9 రోజుల పాటు భక్తీ శ్రద్దలతో పూజలు చేయటం జరుగుతుంది. మట్టి విగ్రహాల ప్రాముఖ్యతపై గత కొంత కాలంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. రంగురంగులతో తయారు చేసిన విగ్రహాల వలన పర్యావరణ దెబ్బతినటంతో పాటు వాతావరణం కలుషితం అవుతుందని గుర్తించిన పర్యావరణ వెత్తలు మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని ప్రచారం చేస్తున్నారు. మట్టి విగ్రహాలను స్వచ్ఛంద సంస్థలు, పలు సంస్థలు ఉచితంగా పంపిణీ చేయటం జరుగుతున్నది. ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని పర్యావరణవెత్తలు కోరుతున్నారు.

# మహాజాతర లోగా పనులు పూర్తి చేయాలి



(మొదటి పేజీ తరువాయి..)

మేడారం అర్చిగేటు అవతలి నుండి పోలీసు స్టేషన్ ముందుగా బస్టాండ్ వరకు కంక్రేట్ పనులు పూర్తి అయ్యాయి. ముమ్మరంగా పనులు నడవడం, రోడ్డుకు అడ్డంగా ఉన్న చిన్న, చితక చెట్లును తొలగిస్తున్నారు. రోడ్డు పనులలో ప్రయాణికులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు ఏ విధమైన అపోహాలు పెట్టుకోవద్దని సంబంధిత శాఖ అధికారులు అంటున్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కఠినమైన చర్యలు తీసుకోవబడుతున్నాయని ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. మేడారం మహాజాతర సమీపిస్తుంన్నందున పొరుగు జిల్లాల నుండి బస్సులలో జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించడం కోసం ప్రభుత్వం ఎన్.హెచ్.శాఖ ద్వారా రూ.30కోట్ల నిధులను మంజూరు చేసింది. పనులు ఆలస్యం అయినందున జాతర ఇంకా నాలుగు నెలలే ఉంది. ముందస్తుగానే భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని ఖమ్మం, గుండాల, దామెరతోగు, హైద్రాబాద్ పొరుగు రాష్ట్రాల నుండి వరంగల్ ద్వారా మహాజాతరకు వేలాదిమంది భక్తులు తరలివస్తున్నారు. పనులు ముందుగానే పూర్తి అయితే వాహనచోదకులకు సౌకర్యంగా ఉంటుంది. ఈ ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం రోడ్డు విస్తరణ పనులను చేపట్టింది. సంబంధిత శాఖ అదికారులు చురుకుగా పర్యవేక్షణ చేస్తూ పనులు పూర్తి అయ్యేందుకు ముమ్మరం చేస్తున్నారు. భక్తులకు మెరుగైన రోడ్డు సౌకర్యం కలుగుతుంది. అంతేకాకుండా మేడారం వెళ్ళే భక్తులు తాడ్వాయికి చేరుకోగానే చీకటి ఉన్నందు వలన లక్షలాది రూపాయలతో సెంటర్ లైటింగ్ సిస్టం, హైమస్ లైట్ల వెలుతురులో వెళ్ళేందుకు సౌకర్యం కల్పిస్తున్నారు. హైవే చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు ప్రమాదాల నివారణ జరుగుతుందని, ఒక నుండి ప్రయాణికులు సులభంగా ప్రయాణం చేయవచ్చునని అంటున్నారు.

# సారపాక పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా

సారపాక, ప్రభాతవార్త :

సారపాకలోని పల్లెప్రకృతి వనాన్ని రాష్ట్ర ప్రభుత్వ విఫ్ పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పట్టణాలు, పల్లెలు, పచ్చదనం, పరిశుభ్రతతో పాటు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. పల్లె, పట్టణ పునరుజ్జీవ చర్యల్లో భాగంగా అడువులను విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు వాటి రక్షణ అదికారులతో సమన్వయం చేసుకుంటూ దట్టమైన అడవులను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని నర్సరీలు మన రాష్ట్రంలో ఉన్నాయని అన్నారు. పల్లెప్రకృతి వనాలు మొక్కలు నాటడం వల్ల గ్రామీణ ప్రజానీకానికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడం జరుగుతుందని అన్నారు.



# వినాయక చవితి శుభాకాంక్షలు

## -ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం, ప్రభాతవార్త :

కుల మతాలకు అతీతంగా ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ వినాయక చవితి అని ఏజెన్సీ ఏరియాలో గిరిజనులకు, గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు సేవలందిస్తున్న ఉద్యోగులకు, ఉపాధ్యా యులకు, ఆదివాసీ గిరిజనులకు విద్యార్దిని, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ఐటిడిఏ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు, సిబ్బందికి వినాయక చవితి పండుగ శుభాకాంఓలు తెలుపుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ



పాఠశాలలో చదివే గిరిజన విద్యార్థిని, విద్యార్థుల పట్ల సంబంధిత ఉపాధ్యాయులు ఇంటి వైపు దృష్టి మరల్చకుండా పాఠశాలల్లో పండుగ జరుపుకునే విధంగా చూడాలని, అందరూ సుఖశాంతోషాలతో ఉండాలని కోరుతూ మరోసారి అందరికి వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రైవేట్ ఆసుపత్రిలో వ్యక్తి మృతి

- ఆందోళన చేసిన పలువురు

నర్సంపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

పట్టణంలోని అమ్మ ఆసుపత్రిలో ఓ వ్యక్తి మృతి చెందగా డాక్టర్ నిర్లక్ష్యం వల్లనే మృతి చెందాడని ఆందోళనకు దిగిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండలంలోని బోజ్యానాయక్ తండాకు చెందిన బానోతు భద్రు (70) తొంటి ఆపరేషన్ కోసం 3 రోజుల క్రితం ఆసుపత్రిలో చేరారు. ఈ క్రమంలో అతని ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లు గుర్తించి గుండె సమస్య ఉందని తెలిపారు. ఆరోగ్య శ్రీ క్రింద ఆపరేషన్ కోసం అనుమతి రావడంతో శనివారం సాయంత్రం 4 గంటలకు డాక్టర్ ఆపరేషన్ చేశారు. అనంతరం కొద్ది గంటలకే భద్రు మృతి చెందారు. మృతికి కారణం డాక్టర్ నిర్లక్ష్యమేనని తమకు న్యాయం చేయల ంటూ బాధితులు ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. ఇంతలో ఆసుపత్రికి పోలీసులు రాగా ఆందోళన కారులను శాంతింపజేశారు. మధ్యవర్తులు కల్పించుకొని భద్రు మరణానికి రూ.లక్ష వెలకట్టి చేతులు దులుపుకున్నారు. ఒక మనిషి ప్రాణాన్ని వెలకట్టడం నర్సంపేట ఆసుపత్రులలో అనావా యితీగా మారిపోయింది.



పట్టణంలోని ప్రైవేట్ వైద్యులు డబ్బులకు ఆశపడి నిర్లక్ష్యంగా వైద్యం చేయడంతో గతంలో ఎంతోమంది మరణించిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆస్పత్రుల ముందు ఆందోళనలు జరపడం మధ్యవర్తులు సెటిల మెంట్ చేయడం ఆనావాయితీగా మారిపోయింది. వైద్యులు నిర్లక్ష్యంపట్ల జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.




## అధికారాన్ని అడ్డుపెట్టుకొని బెదిరింపులకు పాల్పడుతున్నారు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని దౌర్జన్యాలకు బెదిరింపులకు పాల్ప డుతున్నాడని మండలంలోని జల్లి గ్రామానికి చెందిన పొగరు విజయ అన్నారు. తన కుమారుడు తోగరు చెన్నారెడ్డితో పాటు ఎంపీపీ బాదావత్ విజేందర్ ఫోర్ జై కేసులో అరెస్టై రిమాండ్‌కు వెళ్లిన విషయం తెలిసిందే ఈ ఘటన తీవ్రంగా ఖండిస్తూ జల్లి గ్రామంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కుమారుడు మొదటి నుండి ఎమ్మెల్యే పెద్ది వెంట ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. రాజకీయాల్లో ఎంతో నష్టపోయిన ఎమ్మెల్యే తమకు చేసిన సహాయం ఏమీ లేదన్నారు. తన కుమారుడు పై కక్ష సాధింపుగా ఇలా కేసులు పెట్టి లాంటి దెబ్బలతో కొట్టిస్తున్నారన్నారు. ఇందుకు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేకు ఓటమి తప్పదు అన్నారు. కాగా చెన్నారెడ్డి తల్లి విజయం బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుండాల మదర్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, బీఎస్పీ రెండు మండలాల ఇన్చార్జ్ ఒంటరి రాములు పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీటీ భార్య భాగవత విజయ, మాజీ సైనికుడు శివకృష్ణ, స్థానికులు శంకర్, శ్రీనివాస్, స్వామి, రాజు, శరత్, వీరన్న, అజయ్ అషిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బిజెపి పార్టీని బలోపేతం చేయాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



గ్రామాగ్రామాన బిజెపి పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి ముందుగా కేక్‌కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా ఉన్నారన్నారు. రేవూరి ప్రకాష్ ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, నాయకులు నల్లబెల్లి సుదర్శన్, కర్ణాకర్ గౌడ్, అన్న లింగన్న, కొండ సూరయ్య, కృష్ణ, ప్రభాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

### ప్రధాని మోడీ ఆధ్వర్యంలో దేశం పురోగతి

#### బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్ లాల్

వెంకటాపూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :



ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం ఎంతో పురోభివృద్ధి చెందుతుందని బిజెపి ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ అన్నారు. మోడీ 72 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సీనియర్ నాయకుడు మండల వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుగానికి ఒక యుగపురుషుడు పుడుతాడని అది నరేంద్రమోడీనే అని ఆయన తెలిపారు. కుదేలైన దేశ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టిన ఘనత నరేంద్రమోడీకే దక్కుతుందని జవహర్ లాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తక్కళ్లపల్లి సుమన్ రావు, జినుకల కృష్ణాకర్ రావు, పైడాకుల మల్లేష్, కాసర్ల సురేష్ కుమార్, ధరం సోత్ ప్రేమ్ సింగ్, కొడారి భద్రయ్య, వెంకటేష్, గణేష్, శ్రీను, రవి, తంగళ్లపల్లి శ్రీధర్, సోనాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం

దుగ్గొండి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణప్రసాద్, ఎంపీవో శ్రీధర్ గౌడ్, పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు సుమన్, మార్గాల రాజు, సూపర్‌డెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ముద్దునూర్ గ్రామం లో తెలంగాణ విమోచన దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రేవూరి విజేందర్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రతినిధి మాచర్ల దేవేందర్ గౌడ్, బత్తిని అనిల్ యాదగిరి, కుమారస్వామి, గోవర్దన్, మండలంలోని గిర్నిబావి మహాత్మ జ్యోతి బాపులే గురుకుల పాఠశాల్లో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ దేవేందర్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, రాజు, సుకుమార్, సోమరాజు, కోటి, కిరణ్, బషీర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక

దుగ్గొండి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని మల్లంపల్లి, చంద్రయ్యపల్లి, బొబ్బరోనిపల్లి గ్రామాల నుండి ముదిరాజ్‌లు ఆదివారం పెద్ది సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌ల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలుస్తుంద న్నారు. పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ఫలాలను ప్రవే శపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పోస్నం మొగిలి, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కన్వీనర్ ఎన్ఆర్ఐ విభాగం శానబోయిన రాజ్‌కుమార్, వైస్ ఎంపిపి పల్నాటి జైపాల్ రెడ్డి, సమ్మయ్య, నరేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకను పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఫణికుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మహేందర్, చెన్నారావుపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ కుండె మల్లయ్య జాతీయ జెండాలు ఆవిష్కరించారు. వీటితో పాటు పాఠశాలలో జాతీయ జెండాలను వివరించారు. కాగా మండల కేంద్రం చెన్నారావుపేటలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గుండాల మదన్ కుమార్, రెండు మండలాల ఇన్చార్జి ఒంటరి రాములు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

- ఇద్దరు మృతి

- సంఘటన స్థలాన్ని పరిశీలించిన భూపాలపల్లి పోలీసులు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :



భూపాలపల్లి జిల్లా కేంద్రం జాతీయ రహదారి సన్వ్యాలీ స్కూల్ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా.. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. భూపాలపల్లి సీఐ రాంనర్సింహారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి సింగరేణి ఓసీ3లో కాంట్రాక్టు పద్ధతిన పని చేస్తున్న బొల్లి సాయికుమార్ (26), అతని సోదరుడు బెస్త ప్రవీణ్‌తో కలిసి వేయిస్తంభాల్స్‌కు వెళ్లి తిరిగి వస్తున్నారు. ఇదే క్రమంలో గణపురం మండలం చెల్పూరుకు చెందిన తాటికంటి కుమారస్వామి భూపాలపల్లికి వచ్చి తిరిగి చెల్పూరు వెళ్తున్నాడు. ఈ సమయంలో ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ముగ్గురు వ్యక్తుల్లో సాయి కుమార్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. అలాగే, ప్రవీణ్‌కు తీవ్ర గాయాలు కాగా.. కుమారస్వామి కూడా మృతి చెందాడు. పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న భూపాలపల్లి సీఐ రాంనర్సింహారెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారిలో బెస్త ప్రవీణ్ సింగరేణి ఉద్యోగం చేస్తుండగా.. కుమరస్వామి ఆర్టీసీ డిపోలో ప్రైయివేటు డ్రైవర్‌గా కొనసాగుతున్నట్లు తెలిసింది.

## సేవలతోనే సంతృప్తి..

వేద్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :



సేవలతోనే సంతృప్తి అని వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్యాల వీరమల్లయ్య అన్నారు. వాసవిక్లబ్ కేసీజీఎఫ్ డాక్టర్లు వరంగల్ ఆధ్వర్యంలో ఎంజీఎం జంక్షన్ శ్రీనివాసకాలనీ, లోని స్థానిక ఒక ప్రైవేటు ఆస్పత్రిలో డాక్టర్ సోమా శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన రీజియన్ మీట్–2లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా అవసరాలు, సేవా ఆవశ్యకత, వివిధ వృత్తుల వ్యక్తులను సన్మానించడం అభినందనీయం అన్నారు. ముందు ముందు సమాజహిత కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని అన్నారు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ, పేదలకు నిత్యావసర వస్తువులు ఎంజీఎం అసోసియేట్ ప్రొ.డాక్టర్ కె.రజనిలను సన్మానించడం అభినందనీయమని అన్నారు. ఈసందర్భంగా టీచింగ్ డాక్టర్లు ప్రొ.జి.వెంకట్రాజం, ప్రొ.డి.రమేష్ కుమార్, ప్రొ.ఎం.యోగి, ప్రొ.పుష్పేంద్రనాథ్, ప్రొ.ఎం.పవన్‌కుమార్ ఉన్నారు. పదివేల విలువైన నిత్యావసర సరుకులు, మూడువేల విలువైన నోట్‌పుస్తకాలు, ఇంజనీర్లు, జర్నలిస్టులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ డాక్టర్ పుష్పేంద్రరాజ్, వల్లాల సంధానకర్తగా వ్యవహరించారు. జోన్‌చైర్మన్‌లు డాక్టర్ పి.సుధీర్‌కుమార్, పుల్లూర్ కిషోర్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గాదె వాసుదేవ్, చకిలం రాజేశ్వరరావు, రీజియన్ సెక్రటరీ బొద్ద మోహన్, క్లబ్ కార్యదర్శి డా.వి.నరేష్‌కుమార్, కోశాధికారి డా.ప్రవీణ్, వాసవిక్లబ్ వరంగల్ వాసవి క్లబ్ అభ్యుదయ వాసవిక్లబ్ వనిత క్వీన్ హన్మకొండ, వాసవిక్లబ్ ప్రతాపరుద్ర ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# మేదరి కులస్థులపై అటవీ అధికారుల వేధింపులు ఉండొద్దు

-వెదురుపై ఆంక్షలు లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి..
-వెదురు కంకను అడవుల్లో అధికంగా పెంచేలా చూడాలి
-20న ప్రపంచ వెదురు దినోత్సవంను ఘనంగా జరుపుకోవాలి
-మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు గైని రమేష్



**కాటారం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**
రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రపంచ వెదురు దినోత్సవంను పురస్కరించుకొని ఈనెల 20న బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గైని రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం కాటారం మండలకేంద్రంలో మేదరి సంఘం కాటారం మండల అధ్యక్షులు పాడి రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. వెదురు దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసే కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి ప్రతి ఒక్క మేదరి కులస్తులు తరలిరావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మేదరి కులస్తులంతా సంఘటితంగా ఉండి హక్కుల సాధన కోసం కృషి చేసుకోవాలని అన్నారు. దుక్కి దున్నే లొట్ట దగ్గరి నుండి శుభ, అశుభ కార్యక్రమాలలో మేదరి కులస్తులు తయారు చేసిన వస్తువులు ప్రధానంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇంతటి పవిత్రమైన మేదరి వృత్తి నేటి పరిస్థితుల్లో ప్లాస్టిక్ మహమ్మారి రూపంలో ఆదరణకు నోచుకోలేక పోతున్నదన్నారు. పర్యవరణానికి ఎలాంటి హాని తలపెట్టని వెదురు ఈప్రాంతంలో కనుమరుగై పోతుందన్నారు. దీంతో కుల వృత్తిపై ఆధారపడి జీవించే వారు వెదురును ఇతర రాష్ట్రాల నుండి అధిక ధరలు పెట్టి కొనలేక ధరల భారంతో కులవృత్తి పనులను పెద్ద మొత్తంలో చేయలేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గడ్డి జాతికి సంబంధించిన వెదురు బొంగులపై ఎలాంటి ఆంక్షలు లేకుండా చూడాలని. అదేవిధంగా వెదురు వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మేదరి కులస్తులకు అటవీ అధికారుల నుండి ఎలాంటి ఇబ్బందులు ఉండకుడా సహజ సిద్ధంగా మేదరులు వారి జీవన విధానంలో ముఖ్య వస్తువైన వెదురును సమీప ప్రాంతాల నుండి తెచ్చుకునే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని అన్నారు. దీంతో మేదరి కులస్తులు ముడి సరుకు లభ్యమై ఆర్థికంగా ఎదిగే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రభుత్వం అటవీ శాఖచే పెద్ద ఎత్తున రాష్ట్రంలోని అన్ని ప్రాంలాలలో వెదురు ప్లాంటేషన్‌లను పెంచాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రతి సంక్షేమ పథకాల్లో మేదరి కులస్థులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. జిల్లాలోని అన్ని మండలాల్లో మేదరి కులస్తుల కోసం కమ్యూనిటీ హాల్‌ల కోసం స్థలాలు, భవన నిర్మాణాలకు నిధులను ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. ఈసమావేశంలో వారితో పాటు జిల్లా ఉపాధ్యక్షులు రేపాల మోహన్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రేపాల వేణుగోపాల్, జిల్లా యువజన సంఘం ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీధర్, కాటారం మండల కోశాధికారి రేపాల రాజేశ్వర్, పాడి రాజేందర్, ధీకొండ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

-జిఎంఆర్ ట్రస్ట్ జనరల్ సెక్రటరీ
గండ్ర గౌతమ్‌రెడ్డి



**చిట్యాల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**
మండలంలో ఈనెల 21న నిర్వహించనున్న డ్రైవింగ్ లైసెన్స్‌ల జాబ్ మేళాను యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిఎంఆర్ ట్రస్టు జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే జిల్లాలోని అన్ని మండలాల్లో లైసెన్స్‌ల జారీ మేళాను ఉచితంగా నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ట్రైవీలర్, ఫోర్ వీలర్ వాహనాలపై శిక్షణ ఇచ్చి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లను జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మండలంలోని జూకల్ జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం మేళా కార్యక్రమం నిర్వహించడం జరుగతుందని చెప్పారు. అర్హులై, టెన్త్ మెమో, పాస్ ఫోటోలతో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని సర్పంచ్, ఎంపిటీసీలు, పార్టీ కార్యకర్తలు లైసెన్సుల జారీ మేళాపై విస్తృత ప్రచారం చేసి యువతి, యువకులకు అవగాహన కల్పించాలని కోరారు. లైసెన్సులు పొందుగోని అభ్యర్థులు ప్రత్యక్షంగా హాజరై దరఖాస్తులు సమర్పించాలని కోరారు. సమావేశంలో జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు తొటం నవీన్, ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షుడు తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కూర మహిపాల్ రెడ్డి, చిలుముల వసంత-రమణాచారి, సర్పంచ్‌లు పూర్ణచందర్ రావు, పుట్టపాక మహేందర్, పువ్వాటి రాణి-వెంకటేశ్వర్లు, ఎంపిటీసీ కట్కూరి పద్మ-నరేందర్, మహిళా అధ్యక్షురాలు మల్లక్క, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**చిట్యాల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**
యాదవ సంఘం భవన నిర్మాణం కోసం స్థలం, నిధులు మంజూరి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలకేంద్రంలో యాదవ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్, కెటిఆర్, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు కాట్రేవుల కుమార్ మాట్లాడారు. యాదవ సంఘం భవన నిర్మాణం కోసం మండలకేంద్రంలో మూగు గంటల స్థలంతో పాటు, రూ.10లక్షల నిధులు మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు. ఇందుకు సహకరించిన మండల ప్రజా ప్రతినిధులకు, నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మర్రి నరేష్, బుట్టి ఉపేందర్, గొర్రె అనిల్, ఈర్ల మల్లక్క, వేముల హరీష్, భాష వీణ రాజకుమార్, జెట్టి మధురయ్య, మొండయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు

**చిట్యాల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**
మండలంలో జాతీయ సమైక్యత దినోత్సవం అధికారులు, ప్రజాప్రతినిధులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపిఐ దావు వినోద-వీరారెడ్డి, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, నైజం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ ఏర్పాటు చేసిన జాతీయ జెండాను మండల అధ్యక్షుడు కోడెల సమ్మయ్య ఆవిష్క రించారు. అలాగే మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గొర్రె సాగర్, ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.






## టీడబ్ల్యుజేఏ జిల్లా కమిటీ బాధ్యుల నియామకం

-జిల్లా అధ్యక్షులుగు గుంటి రామయ్య
-జిల్లా ప్రధాన కార్యదర్శిగా కండెల రాంచందర్




**మహాముత్తారం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**
టీడబ్ల్యుజేఏ జిల్లా కమిటీ బాధ్యుల నియామకంను చేపట్టారు. జిల్లా అధ్యక్షునిగా గుంటి రామయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కండెల రాంచందర్, కోశాధికారిగా జర్పుల లకుపతి, వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్(టీడబ్ల్యుజేఏ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా గుంటి రామయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి, కోశాధికారి జర్పుల తిరుపతిలను నియమించినట్లు టీడబ్ల్యూజేఏ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకన్న ప్రకటించారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైనా బాధ్యులు మాట్లాడారు. టీడబ్ల్యుజేఏ జిల్లా బాధ్యులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకన్న నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు సంఘం నిబంధనలతో పని చేస్తామన్నారు. గిరిజన జర్నలిస్ట్‌లను ఏకతాటిపైకి తీసేకువచ్చి గిరిజన జర్నలిస్ట్ సమస్యలపై పోరాడుతామన్నారు.


## ముదిరాజ్‌లకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి

రాష్ట్ర నేతల డిమాండ్



**పరకాల,ప్రభాతవార్త**
ముదిరాజ్‌లకు అన్ని రంగాల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని మెపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కొత్తగట్టు శ్రీనివాస్,పులి దేవేందర్ ముదిరాజ్‌లు డిమాండ్‌చేశారు. ఈ సంఘం పరకాల పట్టణ మండల సమావేశం ఆదివారం స్వాత ంత్ర సమరయోధుల భవనంలో భూమ భిక్షపతి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ విద్య ఉపాధి సాధికారత కోసం మెపా పని చేస్తుందని తెలిపారు. జనాభాలో ఎంతశాతం ఉన్నాయో అంతే చట్టసభల్లో రిజర్వేషన్ కల్పి ంచాలన్నారు. ముదిరాజ్‌లకు బిసి డితో అన్యాయం జరుగుతోందని 90శాతం మంది హైస్కూల్ స్థాయిలోనే విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజ్‌లను బిసి ఎఫ్ గ్రూపుగా ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఉన్నత విద్యలో రాణించేందుకు ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్నవారు ఈ తరం పిల్లలకు ప్రోత్స హించేందుకు సహరించాలని కోరారు. ఈ సందర్భంగా పరకాల పట్టణ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షునిగా కక్కు రాజు, ప్రధాన కార్యదర్శిగా గోనెల రమేష్, కోశాధికారిగా బొజ్జం తరణ్, మండల అధ్యక్షునిగా పల్లె దశరథం, ఉపాధ్యక్షుడిగా కుక్కల విజయ్‌కుమార్, ప్రధాన క్యాదర్శిగా వీర్ల భాస్కర్, కార్యదర్శులుగా కృష్ణ, సర్వేశం, కార్యవర్గ సభ్యులుగా రాజేందర్, అల్లం సాంబయ్య, సారంగపాణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి భూమి పూజ



**రాయపర్తి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ అభివృద్ధి అండ్ ఆర్ డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని జెతురాం తండా గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి మండల ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు శంకుస్థాపన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మారగం సారంగం, సర్పంచ్ నేతవత్ కిషన్ నాయక్, పిఆర్ఏఈ ప్రియ, ఉప సర్పంచ్ అనిల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రవి నాయక్, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు భోజ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకం

## హడుప్స సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్




హన్మకొండ,ప్రభాతవార్త

సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.ఆదివార ం యూనివర్సిటీ క్రాస్ రోడ్‌లో గల విద్యారణ్యపురిలోని భారతి విద్యా భవన్ పాఠశాలలో హడుప్ప ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం సమావేశాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జాతీయ సమైక్యత దినోత్స వం సందర్భంగా అనేక కార్యక్రమాలు ఉన న్నప్పటికీ ఇక్కడికి హాజరు కావడం జరిగిందన్నారు.ప్రైవేట పాఠశాలలు రెండు కళ్ల లాంటివని ఈ పోటీ ప్రపంచంలో కల్ టూ గ్లోబల్ అనే విధంగా ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూఆదునికతను సంతరించుకుని పిల్లలకు విద్యాబుద్దులు నేర్పడం జరుగుతుంద న్నారు. హడుప్పకు అన్ని విదాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉన్నప్పుడు అందులో ఏ ఒక్కరికి ఆపద వచ్చిన మిగితా వారి సాయ సహకారాలు అందించే వారిని ఇప్పుడు అటువంటి పరిస్దితి లేదన్నారు.ప్లాస్టిక్‌పువ్వులు ప్లాస్టిక్ ఆకులతో పూజ చేయడం మానుకోవాలని,ఔషద గుణాలు ఉన్న ఆకులతో దేవున్ని పూజించాలని అన్నారు. భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,సిపి రంగనాథ్,హడుప్ప నాయకులు బుచ్చిబాబు,భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా పీఎం నరేంద్రమోడీ జన్మదిన వేడుకలు

హన్మకొండ,ప్రభాతవార్త



హన్మకొండ చౌరస్తాలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 73వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 73 కేజీల లడ్డుతో వేడుకలు అట్టహాసంగా జరుపుకున్నారు.లడ్డూ నగర వాసులకు ఆకట్టుకుంది.అనంతరం భారీ లడ్డు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడారు.గతంలో 70వ పుట్టిన రోజు సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ చౌరస్తాలో 70 కేజీల లడ్డూ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.ప్రదానినరే ంద్ర యోడీ నాయకత్వం లో భారత కీర్తి ప్రతిష్టలు భూ మండలం విస్తరించి అత్యంత గౌరవ ప్రదమైన దేశంగా అవతరించిందని ఓరుగల్లు భద్రకాళి అమ్మవారి ఆశీస్సు లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అత్యంత ప్రజాదరణతో పాటు విదేశాల్లో ఏకంగా దేశాల ప్రధానులు సైతం అభిమానులుగా మలుచుకున్న గొప్ప నాయకుడు అని అన్నారు.నరేంద్రమోడీ సూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చానని స్వామి వివేకనందుడు ఎలాగైతే దేశానికి గౌరవాన్ని తెచ్చి పెట్టాడో ఈ నరేంద్రుడు కూడాఅంతే గౌరవం పొందుతూ దేశ ప్రతిష్టను పెంచుతున్నారన్నారు. దేశాన్ని విశ్వగురువుగా మలిచేదాకా ప్రధాని నరేంద్రమోడీ పూర్తి ఆయురారోగ్యాలతో ఉండాలని భ ద్రకాళి అమ్మవారిని కోరుకుంటు న్నామని అన్నారు. కార్యక్రమంలో స్తానిక కార్పొరేటర్ బైరి లక్ష్మి,జిల్లా ఉపాధ్యక్షులు అమరనాథ్‌రెడ్డి,మాజీ కార్పొరేటర్ రావుల సుదర్శన్,జిల్లా నాయకులు బైరి శ్రావణ్,డివిజన్ అధ్యక్షులు కళ్యాణ ్, రఘుపతి, రవి,కిరణ్ ,సీనియర్ నాయకులు నిరంజన్, శ్రావణ్‌యాదవ్, నవీన్‌రెడ్డి,లక్ష్మణ్,నాగపూరి వెంకటేష్,అనిల్,రజినీ,పద్మ,భాస్కర్,శేషు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు చిలుముళ్ళ అశోక్, చిదురాల కుమార్, చిదురాల యాకయ్య, సోమక్క, రాజు, సలమ్మ, నర్సయ్య, అన్నపూర్ణ ఆదివారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రదాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్, శేఖర్, మారయ్య, మల్లయ్య, సుధాకర్, చిన్న యాకయ్య, చిదురాల యాకయ్య, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరిలో ఈ నెల 25వ తేదీన అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ



పర్వతగిరి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలది సోమేశ్వరరావే చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, విద్యావేత్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరవుతారు.కావున జిల్లా నలుమూలల నుండి అన్ని కుల సంఘం నాయకులు, కవులు, రచయితలు, కళాకారులు, అంబేద్కర్ వాదులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రంగు జనారధన్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగు కుమార్, చిన్నపెల్లి దేవేందర్, జిల్లా ధర్మయ్య, బోట్ల కనకరాజు, బోట్ల పెద్ద వెంకటేశ్వర్లు, డాక్టర్ జిల్లా శ్రీనివాస్, రమేష్, వెంకటేశ్వర్లు, సుధాకర్, శ్రీనివాస్, భాస్కర్, మధు, కుమార్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఆలయ కమిటీ

పరకాల,ప్రభాతవార్త



పరకాల పట్టణంలోని శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో వినాయక చవితి నవరాత్రులను పుంస్కరించుకుని నవరాత్రి ఉత్స వాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న వినాయక ప్రతిష్ట పూజా కార్యక్రమాలతో కుటుంబ సమేతంగా పాల్గొనాలని ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వరుల ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులు ఆలయ ప్రాంగణంలో పూజకార్యక్రమాలు ఆలయ అర్చకులచే అనునిత్యం నిర్వహించబడునని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.కార్యక్రమంలో ధర్మకర్తలు రఘుపతి,ఎర్రం రాజు,కుందుకూరి శ్రీధర్,రావులకొలను ప్రసాద్,భక్తులు పోచు రాజు పాల్గొన్నారు.

## ఘనంగా సమైక్యత దినోత్సవం

పరకాల,ప్రభాతవార్త



పరకాల పట్టణంలోని అమరధామం క్యాంపు కార్యాలయంలో ఆదివారం తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తొమ్మిదేళ్లుగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశానికే దిక్సూచిగా తెలంగాణను నిలిపారని చెపా ్పరు.పరకాల నియోజకవర్గం అన్ని రంగాల్లో గణనీయ అభివృద్ధి సాధించిందన్నారు. కార్య క్రమంలో మున్సిపాల్‌చైర్మన్ సోదా అనిత రామకృష్ణ,వైస్ చైర్మన్ రేగూరి విజయ పాల్‌రెడ్డి, కౌన్సిలర్లు,పిఏసిఎస్ చైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్యాలయంలో....

తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ జాతీయ పతాకావిష్కరణ చేశారు.అనంతరం ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేఘు,సీఐ వెంకటరత్నం,వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ నిప్పానీ హైమవతి సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు డాక్టర్ మడికొండ శ్రీనుమాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, కౌన్సిలర్లు,మున్సిపాటి సిబ్బంది,స్వతంత్ర సమరయోధుల వారసులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

పర్వతగిరి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



చింత నెక్కొండ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ విమోచన దినో త్సవం ఘనంగా నిర్వహించారు. ప్రదానమంత్రి నరేంద్ర మోడీ 73వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ యేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్ మాట్లాడుతూ ఆదివారం మన ప్రదానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ప్రారంభించారు.ఈ యొక్క పథకం ఆర్థికంగా వెనుకబడిన 18 రకాల చేతివృత్తులు చేసుకునే వారికోసం చేపట్టడం జరిగింది.అలాగే నరేంద్ర మోదీ దేశంలోని పేద ప్రజలందరి కోసం కృషి చేస్తున్నారు,కేంద్రంలో మరోసారి నరేంద్ర మోదీ ప్రభుత్వ తెలంగాణలో ఈ సారి బిజెపి ప్రభుత్వం వస్తుందని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్, వీరారపు పిచ్చిరెడ్డి, బత్తిని దేవేందర్, తవ్వోజు శ్రావణ్ వినోద, రాజారాం, పిల్లల రాములు రాజు శీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నారంలో నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాలు

పర్వతగిరి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



నైజాం కబంధహాస్తాల నుండి తెలంగాణకు స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఆదివారం అన్నారం గ్రామంలో నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ సమితి ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేసి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవాసమితి కన్వీనర్ చేబెల్లి మహేందర్, ఉత్సవ సమితి కార్యదర్శి బల్లె పృథ్వీరాజ్, సమితి సభ్యులు, గొల్లపల్లి రాకేష్, కె రాజమహేందర్, ఈ సంతోష్, బత్తిని జలందర్, రామసాని మధు, దొంతమల సుధాకర్, గాడిపెల్లి అజయ్, బుర్ర సంతోష్, రంపే సైదులు, గ్రామ పెద్దలు మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ టిపి నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు

పరకాల,ప్రభాతవార్త



పరకాల నియోజకవర్గంలోని వైఎస్ఆర్ టిపికి చెందిన నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.ఆదివారం హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆత మ్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామ వైఎస్ఆర్ టిపి పార్టీ అధ్యక్షుడు ఎలకొండ అనిల్, నడికూడ మండలంలోని రాయపర్తి, నార్లాపూర్, నర్స క్కపల్లి, నడికూడ గ్రామాలకు చెందిన యువనాయకులు 30మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పరకాల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్దిని చూసి ఇతర పార్టీల నాయకులు బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు.రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కష్టపడే ప్రతి నాయకుడికి పార్టీలో తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.పార్టీలో చేరిన వారిలో మాట్ల సుధాకర్,శనిగరపు అభిలాష్, మనోజ్, మారపల్లి ప్రశాంత్,మాట్లవినయ్,జన్ను శివరాజ్,మాట్ల పవన్, కళా ధర్, కోడెపాక దేవేందర్,దుప్పటి రమేష్ తదితరులు చేరారు. కార్యక్రమంలో నాయకులు జిన్నా రామకృష్ణరెడ్డి,జనా ్నరపు మహేష్, నడికూడ మండల ఎస్సీసెల్ కార్యదర్శి మాట్ల రాజేష్,కాకి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నర్సంపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త
వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం కార్యాలయాన్ని 8వ వార్డు సమీపంలో కాకతీయ కాలేజ్ ప్రక్కన అద్దె గృహం నందు స్థానిక శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించగా,మండల ఫోటోగ్రఫర్స్ గుర్తింపు కార్డులను ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గాద లింగమూర్తి ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగంలో ఉన్న అందరూ ఐక్యమత్యంతో ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ అభివృద్ధి చెందాలని అన్నారు.ఐక్యమత్యంతో కలిసికట్టుగా ఉండి తమ హక్కులను పాధించుకోవాలని తెలిపారు.ఫోటోగ్రఫర్లు తమకు ఫోటోగ్రఫీ రంగానికి సంబంధించిన కెమెరాలు తదితర టెక్నాలజీని అందుకోవడానికి సబ్సిడీ రుణాలు అందించాలని కోరగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్, కౌన్సిలర్ గాదె రజిత చంద్రమౌళి, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయాకర్, కోశాధికారి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సూరిబాబు, కుసుమ రమేష్, గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు రంగు సదానందం, బిల్లా రమేష్, రాజేష్, సత్యం, సీనియర్ ఫోటోగ్రఫర్స్ బాలచందర్, కృష్ణ, అమరేందర్, దుర్గేష్ గౌడ్, శ్రీనివాస్, దొంతి సంతోష్ గౌడ్, తక్కళ్లపల్లి సోమేశ్వర్, అలంపల్లి నరేష్, శంకర్, సురేష్, శ్రీకాంత్, జావిద్, కన్నయ్య, శివ, సతీష్, రాజు, వెంకట్, సదానందం, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.





నర్సంపేట వార్త

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

నల్లబెల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త
మండలంలోని శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో ఆ సంఘం మండల అధ్యక్షుడు ఆసం చంద్రమౌళి అధ్యక్షతన విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నల్లబెల్లి ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని విశ్వకర్మ భగవానునికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించి పంటల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడంతో పాటు మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రమణాచారి, ఉపాధ్యక్షులు అరిగెల చారి గొట్టుముక్కల రమణాయారి, జిల్లా కమిటీ సభ్యులు వద్దూరి లక్ష్మణ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మాచారి, కోశాధికారి నవీన్, సతీష్ నల్లబెల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు సదా చారి సంతోష చారి, నరసింహ స్వామి, గణపతి, మొగిలి ప్రభాకర్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లి పట్టణ సంఘం ఆధ్వర్యంలో..**
విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ నల్లబెల్లి పట్టణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడంతో పాటు భగవాన్ విశ్వకర్మ ప్రతిమను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పూజారి కొండా కృష్ణ స్వామి, స్థానిక విశ్వబ్రాహ్మణ విశ్వకర్మలు, గొట్టిముక్కుల నాగభూషణం, మారేడు కొండ సదాచారి, కొత్తపెల్లి మొగిలి, కరణకంటి నరసింహస్వామి, ప్రబాకర్, ఉప్పునూతల ప్రబాకర్, లక్ష్మణ స్వామి, సురేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా ఎన్నికైన పట్టణ టిఎల్ఎఫ్ కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే



నర్సంపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త
నూతనంగా ఎన్నికైన నర్సంపేట పట్టణ టిఎల్ఎఫ్ కమిటీకి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.ఇటీవల నర్సంపేట పట్టణ మహిళా సమాఖ్య నూతన కమిటీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షులు ఆడెపు రమ మరియు వారి కార్యవర్గ సభ్యులు శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు.నూతనంగా ఎన్నికైన కమిటీకి ఈ సందర్భంగా శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పార్టీ పట్టణ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు



నర్సంపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త
మన ప్రియతమ నాయకుడు భారతదేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని మన నర్సంపేట టౌన్‌లో అంబేద్కర్ సెంటర్లో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహా రాములు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.అలాగే మన నర్సంపేటలోని అనాధా శ్రమంలో పండ్ల పంపిణీ కార్యక్రమంలో చిలువేరు రమేష్ రజిని భారతి దంపతులచే పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నర్సంపేట టౌన్ అధ్యక్షులు బల్నె జగన్ మాట్లాడుతూ మన నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా పీఎం విశ్వకర్మ పథకాన్ని ఆదివారం ప్రారంభోత్సవం చేయడం జరిగిందని 18 కులాల చేతివృత్తుల వారికి ప్రదానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా ఆదివారం నుండి ఆ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట టౌన్ పట్టణ ప్రదాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్, కల్వచర్ల రామాంజనేయ, నర్సంపేట పట్టణ ఉద్యక్షులు మల్యాల సాంబమూర్తి, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ జూలూరు మహేష్ గౌడ్, బీజేవైఎం నర్సంపేట అధ్యక్షుడు గూడూరు సందీప్, జిల్లా నాయకులు పంజాల రాము, దుగ్యాల సమ్మయ్య, ఠాగూర్ విజయ్ సింగ్, ఠాగూర్ శివ సింగ్, సామల ప్రవీణ్, చింతం విజయ రాణి, కోమటి సరోజన, నాయకులు వంగ అశోక్, రామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివేకానందుని విగ్రహాన్ని-బస్టాండును కాపాడుకోవాలి

**-రోడ్డు నిర్మాణ పనులకు వీటితో ఎలాంటి ఆటంకం లేదు**
**-హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆందోళన**



చెన్నారావుపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త
మండల కేంద్రంలో హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.6 లక్షల వ్యయంతో నిర్మించిన స్వామి వివేకానందుడి విగ్రహం,ఆర్టీసీ బస్టాండ్‌ను ఎట్టి పరిస్థితుల్లో తొలగించకూడదని,రోడ్డు నిర్మాణ పనులకు ఇవేమీ అడ్డుగా లేవని..హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ప్రతినిధులు,గ్రామస్తులు ఆదివారం బస్టాండు సెంటర్లో ఆందోళన చేపట్టారు.ఇటీవల కూల్చివేసిన బస్టాండును మళ్ళీ అదే చోట నిర్మించాలని,బస్టాండు మధ్యలో వేసిన కరెంటు స్తంభాన్ని తక్షణమే తొలగించాలని,విగ్రహం తొలగింపు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఏ ఒక్క జాతీయ నాయకుని విగ్రహం లేదనే ఉద్దేశంతో యువతరానికి ఆదర్శప్రాయుడైన,భారతదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచం నలుమూలలా చాటిచెప్పిన స్వామి వివేకానందుడి విగ్రహాన్ని చెన్నారావుపేట బస్టాండు సెంటర్లో ప్రతిష్టించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ పౌండేషన్ ప్రధాన కార్యదర్శి తూటి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ చెవ్వ రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులు వరంగంటి సంతోష్, కోశాధికారి నూనె సతీష్, కార్యదర్శులు ననుమాస కర్ణాకర్, దొంతి సంతోష్, సంకటి బాబు, తాళ్లపల్లి రమేష్, బొనగాల శ్రీనివాస్, గ్రామస్తులంతా కలిసి.. చెన్నారావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లి స్థానిక సర్పంచ్ కుండె మల్లయ్య, వార్డు సభ్యులకు వినతి పత్రం ఇచ్చారు.

## అవినీతికర అవకాశవాద రాజకీయాలను త్రిప్పికొట్టాలి



నర్సంపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త
అవినీతికర అవకాశవాద రాజకీయాలను త్రిప్పికొట్టాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. భూమి భుక్తి వెట్టిచాకిరి విముక్తి కోసం నియంతృత్వ నరహంతక నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచాయని అంతటి మహత్తర పోరాటానికి కమ్యూనిస్టులే నాయకత్వం వహించి ఎన్నో త్యాగాలు చేసి తెలంగాణ విముక్తి గావించి ఆదర్శంగా నిలిచారని ఆ పోరాట స్ఫూర్తితో బూర్జువా భూస్వామ్య పాలకుల అవినీతి కర అవకాశవాద రాజకీయాలను త్రిప్పికొట్టాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు.బుడిగే సురేందర్ అధ్యక్షతన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను తలుచుకుంటూ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతాంగ సాయుధ పోరాట యోధుడు నాగెల్లి కొమురయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు, కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజా సాహెబ్, డివిజన్ నాయకుడు దామ సాంబయ్య, మార్త నాగరాజు, అల్లి సాబ్, గిశపాక కొమురయ్య, నాగెల్లి భాస్కర్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్య దినోత్సవం



నల్లబెల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త
మండలంలోని జాతీయ సమైక్య దినోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది.మండలంలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేట్ సంస్థల్లో జాతీయ పతాకం రెపరెపలాడింది.ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిపి ఊడుగుల సునీతాప్రవీణ్ గౌడ్, తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ రాజేష్, పోలీస్ స్టేషన్లో ఎస్సై నగేష్, మదర్ తెరిసా మహిళా సమాఖ్య కార్యాలయం ఆవరణలో అధ్యక్షురాలు ఊటుకూరు భాగ్యలక్ష్మి, పిఎసిఎస్ కార్యాలయం ఆవరణలో స్థానిక సర్పంచ్ నాన్నబోయిన రాజారాం రైతు వేదిక ప్రాంగణంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ పరమేశ్వర్‌తో పాటు వివిధ శాఖల కార్యాలయంలో అధికారులు వివిధ సంస్థల్లో ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించి పతానికి గౌరవ వందనం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం



నర్సంపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త
జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం క్యాంపు కార్యాలయం నందు జాతీయ జెండాను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఎగురవేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ సమైక్యత దినోత్సవాన్ని జరుపుకుంటున్నటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నా శుభాకాంక్షలు.దేశమంతా కలిసి ఉండాలి,అందరూ సమైక్యత భావంతో జీవించాలనే సంకల్పంతో ఆనాడు హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారు.భారత ప్రజాస్వామ్య స్ఫూర్తికి,రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ సమైక్యత దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో శుభపరిణామం.ఏ లక్ష్యాల కోసం తెలంగాణను సాధించామో ఆ లక్ష్యాల సాధనలో ఆదివారం భరతదేశంలోనే అత్యంత స్ఫూర్తిదాయకమైన పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ప్రజలందరూ జేజేలు పలుకుతున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, పట్టణ పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యులు, కౌన్సిలర్లు, పట్టణ కమిటీ బాధ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిగా, టిడబ్ల్యూటీయు రాష్ట్ర భాధ్యుడు

**ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన కృష్ణ ప్రసాద్**
**ఆదివాసీల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసిన వైనం**
**ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ రావు**
**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్**

ములుగు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :
37 సంవత్సరాలు ఉపాధ్యాయునిగా ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసి వేలాది మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన టిఎస్ టిడబ్ల్యూటియు రాష్ట్ర అధ్యక్షుడు పొదెం కృష్ణ ప్రసాద్ అభినందనీయుడని ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో కృష్ణ ప్రసాద్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, వివిధ సంఘాల ఉపాధ్యాయులు, ఆదివాసీ సంఘాలు, ట్రైబెల్ వెల్ఫేర్ టీచర్స్ యూనియన్, పూర్వ విద్యార్థులు, బంధువులు, మిత్రులు కృష్ణ ప్రసాద్‌ను పూలదండలు వేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ చైర్మన్ నాగజ్యోతి మాట్లాడుతూ వేలాది మంది విద్యార్థులకు ఉత్తమ బోధన చేసి పదవీ విరమణ పొందుతు న్నారని తెలిపారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ విద్యారంగంలో ఎంతో సేవ చేసిన పొదెం కృష్ణ ప్రసాద్ తన శేష జీవితం రాజకీయ రంగంలో ప్రజలకు సేవలందించాలన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా విద్యార్థులకు, టిడబ్ల్యూటియు రాష్ట్ర అధ్యక్షునిగా ఉపాధ్యాయుల సమస్యలు, ఆదివాసీ సమస్యలు పరిష్కరించారని తెలిపారు. పదవీ విరమణ పొందిన పొదెం క్రిష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తన 37 ఏళ్ల సర్వీసులో ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దానని, ప్రస్తుతం



రాజకీయ రంగంలో ప్రవేశించి ప్రజలకు సేవలందించాలని భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్య క్రమంలో ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, తాడ్వాయి ఎంపీపీ గొంది శ్రీవాణి, మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, టిడబ్ల్యూటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, గౌరవ అధ్యక్షులు డి.వి రావు, ములుగు జిల్లా అధ్యక్షుడు ఎన్. కోటయ్య, ఏహెచ్ఎస్ కన్నాయి గూడెం ప్రధానోపాధ్యా యులు మండపు సంతోష్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సమ్మారావు, ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసి కన్వీనర్ నాగేశ్వర్ రావు, కో కన్వీనర్‌లు ఏళ్ల మధుసూదన్, ఎమ్డీ. సర్వర్ అహ్మద్, జనగాం బాబురావు, హట్కర్ సమ్మయ్యలతో పాటు సుమారు 2 వేల మంది పాల్గొన్నారు.

# ములుగులో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

**హాజరైన ప్రభుత్వ విప్ ప్రభాకర్ రావు**

ములుగు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :
సెప్టెంబర్ 17 సందర్భంగా ములుగు జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం జాతీయ సమైక్యతా దినోత్సవం జిల్లా కలెక్టర్ ఇలా ప్రతిపాఠి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ప్రభాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై, సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి నివాళులరి ్పంచి, త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ములుగు జడ్పీ చైర్మన్, ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఏటూరునాగారం ఏఎస్ీ ్ప సంకీర్తన్‌లు, అడిషనల్ కలెక్టర డిఎస్ వెంకన్నలు హాజరు కాగా మొదట



పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ కేసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. తాజా గా రాష్ట్రం లో 8 మెడికల్ కాలేజీలు ప్రారంభించారని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ములుగు జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేసి ఏజెన్సీ ప్రజలకు వైద్య విద్యను అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందించి, తెలంగాణను సుభిక్షంగా నిలిపిన ఘనత కేసిఆర్‌కే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ములుగు జిలా ్ల అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, ఎంపీపీ లు గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, సూడి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీలు గై రుద్రమ దేవి అశోక్, తుమ్మల హరిబాబు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ మీర్జా, డా. అప్పయ్య, డిఏఓ గౌస్ హైదర్, డీఎస్పీ ఎన్. రవీందర్, ఎఫ్ఆర్ఓ శంకర్, ములుగు, వెంకటాపూర్ మండలాల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, లింగాల రమణారెడ్డి, వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## జెండావిష్కరణ చేసిన ఎంపీపీ


**దేశ సమైక్యతను చాటిన కేసిఆర్**
**ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**




ములుగు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :
సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం పురస్కరించుకొని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం త్రివర్ణ పతాకం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దేశానికి 1947 ఆగస్టు 15 వ తేదీన దేశానికి స్వాతంత్ర్యం వస్తే, హైదరాబాద్ సంస్థానం నిజాం రాచరిక పాలనలో ఉండగా, 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లబాయి పటేల్ ఆధ్వర్యంలో సైనిక చర్య చేపట్టి నిజాం సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన రోజని ఆమె తెలిపారు. సిఎం కేసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం సాధించుకొని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో ప్రజలు సుఖంగా ఉంటున్నారని అన్నారు. భారతదేశంలో ఎక్కడలేని రీతిలో తెలంగాణను అభివృద్ధి చేసిన కేసిఆర్ పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతుందని ఎంపీపీ శ్రీదేవి సుధీర్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఇక్బాల్, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొదెం క్రిష్ణ ప్రసాద్‌ను సన్మానించిన ఎంపీపీ

**ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**




ములుగు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :
ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ ఆదివారం జరిగిన ఉపాధ్యాయుడు పొదెం క్రిష్ణ ప్రసాద్ పదవీ సన్మాన కార్యక్రమం సందర్భంగా ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి, సుధీర్ యాదవ్ దంపతులు హాజరై పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలో 37 సంవత్సరాలు పనిచేసి ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని ఆమె తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి ముందస్తు పదవీ విరమణ తీసుకున్న కృష్ణ ప్రసాద్ క్రియాశీల రాజకీయాల్లోకి రావాలని, ప్రజలకు సేవ చేయాలని ఆమె పేర్కొన్నారు.

# ములుగు వార్త

## వెంకటాపూర్‌లో స్వచ్ఛతా హీ సేవా ర్యాలీ

**పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దుతా**
**గ్రామ సర్పంచ్ మేడబోయిన అశోక్**



వెంకటాపూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :
వెంకటాపూర్‌ను పరి శుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దడం లో ప్రతి ఒక ్కరు భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ మేడబోయిన అశోక్ అన్నారు. వెంకటాపూర్ గ్రామపంచాయతీ కారా ్య లయంలో జాతీయ సమైక్య దినోత్సం సందర్భంగా జెండా ఎగురవేసి అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి ఐడి కార్డులు అందజేశారు. అనంతరం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశావర్కర్లు, వార్డు సభ్యులు కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ ఈ నెల 15 నుండి గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్య క్రమం ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దామెదర్, ఫీల్డ్ అసిస్టెంట్ రామాచారి, కారోబార్‌లు రమణ, బిక్షపతి, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

## కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం



ములుగు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :
ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో జరిగిన పొదెం కృష్ణ ప్రసాద్ సన్మాన కార్యక్రమంలో కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, ఆర్గ నైజింగ్ సెక్రటరీ పెంద్యాల సలేంద్రంలు పాల్గొని ఆయనను పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మనించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, అభిమానులు, పూర్త విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన వైఎస్ఆర్‌టిపి నాయకులు

ములుగు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :
వైఎస్సా ఆర్‌టిపి ములుగు జిల్లా అధ్యక్షుడు, తాడ్వాయి మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు రాజీనామా చేసి, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు నేతృత్వంలో ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి సమక్షంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తాము శాయశక్తుల కృషిచేస్తామని ఆయన అన్నారు. ములుగు నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించి కేసిఆర్‌కు గిఫ్ట్‌గా ఇస్తామని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన వారిలో శ్రీనివాస్ రెడ్డితో పాటు కొండబోయిన దిలీప్, అన్న తిరుపతి, మంచోజు చంద్రమౌళి, ఆకాశ్, గణేష్, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## దేశభక్తి భావన పెంపొందేలా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు..

ప్రజలందరికీ తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు..

రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి





ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

దేశభక్తి భావన పెంపొందేలా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలని, ప్రజలందరికీ తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రకటించారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన సమైక్యత దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పాల్గొని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ ఛైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణీ–రాకేష్‌లతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.

చరిత్రలో 1948వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీకి ఒక విశిష్టత ఉందని, 76 సంవత్సరాల క్రితం ఇదే రోజున తెలంగాణ భారతదేశంలో అంతర్భాగంగా మారిందని, రాచరిక పరిపాలన నుండి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిందని, అందుకు జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రజలందరి గుండెల్లో దేశభక్తి భావన పెంపొందేలా జాతీయ సమైక్యత దినోత్సవాన్ని నిర్వహించుకుటుంన్నామని తెలిపారు. భారతదేశంలో కనిపిస్తున్న పరిపాలన స్వరూపం మునుపు లేదన్నారు. స్వాతంత్ర్యం పొందిన సమయంలో దేశం రెండు రకాల పరిపాలన ప్రాంతాలుగా ఉండేదని తెలిపారు. బ్రిటీష్ వాళ్ల ప్రత్యక్షంగా పరిపాలించిన బ్రిటీష్ ఇండియా ఒక భాగం అని అన్నారు. స్వదేశీ రాజుల పరిపాలనలో ఉన్న సంస్థానాలు రెండవ భాగమని తెలిపారు. గాంధీ నెలకొల్పిన సామరస్య విలువల వల్ల, జవహర్ లాల్ నెహ్రూ కల్పించిన విశ్వాసం వల్ల, మౌలానా అబుల్ కలాం ఆజాద్ చూపిన మతాతీత దేశభక్తి భావనల వల్ల, దేశానికి తొలి హోంమంత్రి అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రదర్శించిన చాకచక్యం వల్ల సంస్థానాలు భారతదేశంలో కలిసిపోయి దేశం ఏకీకృతమైందని తెలిపారు. నేడు చూస్తున్న భారతదేశం ఆవిష్కృతమైందని తెలిపారు. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై నేటితో 76సంవత్సరాలు పూర్తయ్యాని అన్నారు. 77వ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్నామని, భారతదేశ నిర్మాణంలో తెలంగాణ భాగం పంచుకున్న రోజును జాతీయ సమైక్యతా దినంగా మనం ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడం కోసం ఆనాటి యావత్ సమాజం ఉద్యమించిందని తెలిపారు. ఆనాటి అపూర్వ ఘట్టాలు జాతి జీవనంలో నిరంతరం సజీవంగా నిలిచిపోయాయని అన్నారు. నేటి సందర్భంలో ఆఉజ్వల ఘట్టాలంను వెలకట్టలేనివని, ఆనాటి యోధుల త్యాగాలను తలుచుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఆదివాసీ యోధుడు కొమురంభీం, తన అమరత్వంతో చరిత్రను వెలిగించిన దొడ్డి కొమురయ్యలతో పాటు నాటి పోరాటానికి నాయకత్వం వహించిన మహనీయులు రావి నారాయణ రెడ్డి, స్వామి రామానంద తీర్థ, భీంరెడ్డి నర్సింహారెడ్డి, వీర వనిత చాకలి ఐలమ్మ ప్రజా ఉద్యమానికి సేనాధిపతిగా నిలిచిన ఆరుట్ల రామచంద్రా రెడ్డి, ఆరుట్ల కమలాదేవి, బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్, దేవేలపల్లి వెంకటేశ్వర్ రావు, బద్దం ఎల్లారెడ్డి వంటి ప్రజానేతల త్యాగాలను సగర్వంగా స్మరించుకుందామని తెలిపారు. జాతీయ సమైక్యత అంటే భౌగోళిక సమైక్యత మాత్రమే కాదని, ప్రజల మధ్య సమైక్యత, విభిన్న సంస్కృతుల మధ్య సమైక్యత అన్నారు. దేశం అనుసరిస్తున్న జీవనసూత్రం భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడడమే నిజమైన దేశభక్తి అన్నారు. 76ఏండ్ల స్వతంత్ర భారతంలో తెలంగాణ 60సంవత్సరాల పాటు అస్తిత్వం కోసం ఉద్యమించిందన్నారు. నేడు స్వరాష్ట్రమై అన్ని రంగాల్లో అద్భుతమైన అభివృద్ధిని సాధిస్తూ, అనతికాలంలోనే దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా రూపుదాల్చిందని తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. జిల్లా కేంద్రంలో నూతన వైద్య కళాశాలతో పాటు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, గోరుకొత్తపల్లి మండలంలో నూతన తహశీల్దార్ కార్యాలయాలు ఇటీవలే ప్రారంభించుకొని సేవలందించడం జరుగుతుందని అన్నారు. త్వరలో సమీకృత జిల్లా కార్యాలయాల భవనాన్ని ప్రారంభించుకొని సేవలందించడం జరుగుతుందని తెలియజేస్తున్నట్లు తెలిపారు. మరోసారి ప్రజలకు జాతీయ సమైక్యత దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ ముగిస్తున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు

పాల్గొన్న తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్



వరంగల్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ తూర్పులోని పలుచోట్ల వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ పాల్గొని జతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సెప్టెంబర్ 17న నాటి హైదరాబాద్ సంస్థానంలో భాగమైన తెలంగాణ ప్రాంతం భరత దేశంలో అంతర్భాగంగా మారిందని రాచరిక పాలన నుండి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిందని కాజట్టి జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం అధికారికంగా నిర్వహించుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ సీనియర్ నాయకులు వద్దే కోటేశ్వర్ రావు, మోడెం ప్రవీణ్ డివిజన్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 విలీనం కాదు విమోచనమే



వరంగల్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర సెప్టెంబర్ 17 విలీనం కాదు విమోచనమేనని రాజేష్ ఉపాధ్యాయ అన్నారు. ఆదివారం సెప్టెంబర్ 17న అండర్ రైల్వే గేట్ వద్ద విమోచన దినం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 33వ డివిజన్లో ప్రపంచ పెద్దన్న గౌరవనీయులు ప్రియతమ దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75 సంవత్సరాల జన్మదినం పురస్కరించుకొని ముత్తినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పండ్ల స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు, పుప్పాల రాజేందర్ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మహిళలు స్థానికులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

భూపాలపల్లి, సెప్టెంబర్17, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఎంపిక పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంకు మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పోటీలలో అండర్ 14, 16, 18, 20 పురుషులు, మహిళలు సుమారు 300 మంది హాజరు కాగా పలు పోటీలలో ఎంపిక నిర్వహించారు. ఈ క్రీడలలో అత్యంత ప్రతిభ కనబరచిన 30 మందిని కరీంనగర్‌లో సెప్టెంబర్ 30న జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపటం జరుగుతుందని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ చైర్మన్ పంతకాని సమ్మయ్య, అధ్యక్షులు పొక్కూరి చిన్న రాజయ్య, ఉపాధ్యక్షులు వర్స శ్రీనివాస్, జాగరి అజయ్‌కుమార్, కోశాధికారి బెడిక రాజయ్య, జాయింట్ సెక్రటరి రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వదిస్తున్నారు

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నల్లబెల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా అన్ని విధాల బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని తెలంగాణ ప్రజలు సంపూర్ణంగా ఆశీర్వదిస్తున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.మండలంలోని లెంకాలపల్లి,దస్తగిరిపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ క్యాకర్తలు నాయకులు 50 కుటుంబాలు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో ఆదివారం చేరారు.కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యుడు పెంబర్తి మల్లయ్య, పార్టీ సీనియర్ నాయకుడు నత్తి లింగయ్యతో పాటు మరికొన్ని కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరాయి.ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పిన ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటిన తర్వాత సంపూర్ణంగా అభివృద్ధి జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఉడుగుల ప్రవీణ్ గౌడ్, గోగుల రణాప్రతాప్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ రావు, క్లస్టర్ ఇంచార్జి గంతే శ్రీనివాస్ గుప్తా, కస్తూరి రవీందర్, పోశాల పెండ్యాల సుధాకర్, గోనె యువరాజ్, కోమండ్ల సుధాకర్, యాదండ్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం నిరసనకు సంఘీభావం తెలిపిన తమ్మినేని

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహిస్తున్న నిరసన దీక్షకు సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సంఘీభావం తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ కోసం భద్రాచలం వచ్చిన తమ్మినేని తెలుగుదేశం పార్టీ చేస్తున్న దీక్ష వివరాలను తెలుసుకొని దీక్ష స్థలం వద్దకు వెళ్లి తెలుగుదేశం నాయకులకు తన సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాల్లో వ్యక్తిగత కక్షలు మంచివికావని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయుడు లాంటి ఒక విజన్ ఉన్న నాయకుడిని ఆధారం లేని కేసులను అరెస్ట్ చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులపై కేసులు పెట్టి తద్వారా లింగడిసుకోవాలని బీజేపీ ఎత్తుగడలకు రాజకీయ పార్టీలు బలి కావద్దని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతిరెడ్డి సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి.నర్సా రెడ్డి, పట్టణ కార్యదర్శి గద్దం స్వామి పాల్గొన్నారు.



# బల్దియాలో ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన నగర మేయర్
## పాల్గొన్న కార్పొరేటర్లు, అధికారులు, ఉద్యోగులు

**పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త**

తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆదివారం జాతీయ పతాకాన్ని మేయర్ గుండు సుధారాణి ఆవిష్కరించారు. డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పొరేటర్లు, బల్దియాలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ కోసం అమరులైన వీరులకు నివాళ్లర్పిస్తూ ఆనాటి ఉద్యమకారులకు, ప్రముఖులకు, పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలన్నారు. అందరికి జాతీయ సమైక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 75 సంవత్సరాల క్రితం ఇదే రోజున మన తెలంగాణ భారత దేశంలో అంతర్భాగంగా మారిందన్నారు. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిందన్నారు. ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుందామన్నారు. తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడం కోసం ఆనాటి యావత్ సమాజం ముందుందన్నారు. నాటి ఘట్టాలు జాతి జీవనంలో సజీవంగా నిలిచి పోయాయన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధుల సహకారంతో బల్దియా కమిషనర్ రిజ్వాన్ బాషా ఆధ్వర్యంలో దేశంలోనే అత్యుత్తమైన, ఆదర్శవంతమైన నగరంగా గ్రేటర్ వరంగల్‌ను నిలబెదామన్నారు. వరంగల్ నగరాన్ని ముంపు నుంచి కాపాడేందుకు సిఎం కేసిఆర్, మంత్రి కెటిఆర్ ఆదేశాల మేరక ఉహైదారబాద్ తరాహాలో నాళాలు అభివృద్ధి, ఎన్‌డిపి ప్రాజెక్టును జిడబ్ల్యుఎంసిలో అమలుకు చర్యలు తీసుకుంటామన్నారు. వరంగల్, హన్మకొండ ప్రాంతాల్లో సుమారు 30 కిలో మీటర్ల మేర నాలాల అభివృద్ధికి పనులు త్వరలో మొదలవుతాయని తెలిపారు. అభివృద్ధిని ఇలాగే కొనసాగిస్తూ జాతీయ సమైక్యత దినోత్సవ స్ఫూర్తితో జాతి సమగ్రతను నిలబెట్టుకుంటూ ప్రజల మధ్య ఐక్యత చెదరనివ్వకుండా కాపాడుకుందామన్నారు.





# వరంగల్ వార్త

## సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విమోచనమే

### సమైక్యత అంటే సాయుధ పోరాట మోధులకు అవమానమే
### తెలంగాణ విమోచనం అధికారిక పాఠ్యంశాల్లో చేర్చాలి
### బిజెపి నగర మాజీ మేయర్ టి.రాజేశ్వర్ రావు
### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



**వరంగల్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాల్సింది పోయి సమైక్యత దినోత్సవం అంటూ తెలంగాణ సాయుధ పోరాట యోధులను కెసిఆర్ అవమాన పరుస్తున్నాడని మాజీ మేయర్ టి.రాజేశ్వర్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ తూర్పు కంటిస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం సందర్భంగా వరంగల్ తూర్పులో ఏర్పాటు చేసిన ఉత్సవాళ్ళో సంయుక్తంగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బ్రిటిష్ పాలన అంతమై స్వాతంత్ర్య సంబరాలు జరుపుకుంటున్న తరుణంలో దేశం నడి బొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, సముద్రాల పరమేశ్వర్, గోనె రాజయ్య, బన్న ప్రభాకర్, మాదాను రాజు, పుప్పాల రాజేందర్, బైరి నాగరాజు, కోమాకుల నాగరాజు మదియు సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులు తనిఖీ చేసిన ఏవో శ్రీనివాస్



**నడికూడ, సెప్టెంబర్17, ప్రభాతవార్త:**

నడికూడ మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులలో పరకాల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తనిఖీలు చేపట్టారు. మండల కేంద్రంలోని హనుమాన్ ట్రేడర్స్, ఆగ్రోస్, కవిత ఫర్టిలైర్స్ షాపులలో తనిఖీలు చేసి రికార్డులలో బిల్లులను పరిశీలించారు. ఫర్టిలైజర్ షాపులలో ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలన్నారు. షాపు యజమానులు లైసెన్స్ మెయింటేన్ చేయాలని తెలిపారు.

## తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు

**నడికూడ, సెప్టెంబర్17, ప్రభాతవార్త:**

నడకూడ మండలంలో తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మచ్చ అనసూర్య జాతీయ జెండా ఎగురవేశారు. వైస్ ఎంపిపి చందా కుమారస్వామి, ఎంపిటిసి సభ్యులు అప్పం చేరాలు, మేకల సతీష్, ఎంపిడిఓ రాజేంద్రపసాద్, ఎంపిఓ అప్జల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో నాగరాజు జెండా ఎగురవేశారు. డిటి సత్యనారాయణ, ఆర్ఐ లావుడ్య హేమానాయక్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో



జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు.

## బిజెపికి సంస్తాగత కార్యకర్తలు ఉంటారు

### ప్రపంచ దేశాలు బిజెపి పాలనను స్వాగతిస్తున్నాయి
### ప్రజలు స్వచ్ఛందంగా బిజెపిలోకి రావడం శుభ పరిణామం
### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

**వరంగల్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

ప్రపంచ దేశాలు భరత దేశ ప్రధాని గౌరవ నరేంద్ర మోదీ పాలనను స్వాగతిస్తున్నాయని ప్రజలు యువత బిజెపిలోకి రావడం శుభ సూచకమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరంగల్ తూర్పు కంటిస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 33వ డివిజన్ పరిథిలో యువత బిజెపి జిల్లా నాయకులు చెలువేరు రాజేందర్ ఆధ్వర్యంలో పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా వారిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు కమలం కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి స్వాగతించారు. అనంతరం నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకుని కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో గాజుల వినయ్, జంపాల శ్రీనివాస్, కందుకూరి వేణుగోపాల్, శ్రీరామోజు ప్రదీప్, మంద ధర్యకుమార్, విజయ్ కుమార్, గౌరోజు రవి, రమేష్, ప్రతీప్, చిరంజీవి, కార్తీక్ మరియు నాయకులు మాచర్ల దీన్ దయాల్, బైరి నాగరాజు గోనే రాజయ్య, ఒంటెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులు లేని పిల్లలకు అండగా వాక్ ఫౌండేషన్

### విద్య వైద్యానికి సహాయం చేస్తు భవిష్యత్తుకు భరోసా
### వాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డా.వన్నాల వెంకటరమణ



**వరంగల్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

తల్లిదండ్రులు లేని పిల్లలకు విద్య వైద్యానికి అండగా వాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగదు చెక్కును అందజేయడం జరిగిందని వాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డా.వన్నాల వెంకటరమణ తెలిపారు. ఆదివారం నిట్ ఇన్నిట్యూట్ లో ప్రధాన మంత్రి విశ్వకర్మ కౌశల్ సమ్మన్ యోజన విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ నూతనంగా ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి విశ్వకర్మ కౌశల్ సమ్మన్ యోజన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కేంద్ర సహాయ మంత్రి రాజ్ కుమార్ రంజన్ ను మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సత్కరించి వారితో కలిసి వర్చ్యువల్ గా వీక్షించారు. అనంతరం వాక్ ఫౌండేషన్ ద్వారా చదివిస్తున్న తల్లిదండ్రులు లేని పిల్లలకు నగదు చెక్ ను కేంద్ర సహాయ మంత్రి రాజ్ కుమార్ రంజన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు వన్నాల శ్రీరాములు, వరంగల్ జల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, వరంగల్ జిల్లా కార్యదర్శి ముంద్రాంతి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా ఐటి సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



# ముఖ్యమంత్రి అల్పాహార పథకంపై హర్షం

## -పీఆర్‌టీయు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి

*జనగామ టౌన్, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :* పీఆర్‌టీయుటీఎస్ జనగామ జిల్లా సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి సమన్వయంతో ఏర్పాటు చేయగా, కార్యక్రమానికి పీఆర్‌టీయు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ హాజరయ్యారు. ఈసందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ప్రమోషన్లు, బదిలీలు సజావుగా జరగడానికి పీఆర్‌టీయు టీఎస్ సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలియచేశారు. అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం విద్యార్థులకు దసరా నుంచి అందించబోయే అల్పాహారము ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని, తద్వారా బడులలో నమోదు, విద్యార్థులలో శారీరక, మానసిక ధృఢత్వం పెరుగుతుందని, సీఎం తీసుకున్న నిర్ణయానికి ఉపాధ్యాయులందరి తరుపున కృతజ్ఞతలు తెలియచేశారు. పధోన్నతులు జీవితంలో చాలా ముఖ్యమైనవి అని, ఎవరుకూడా ప్రమోషన్ పోగొట్టుకోవద్దని, పండిట్ పీఈటీల సమస్యకు ఒక పరిష్కారం లభించే ఈ షెడ్యూల్‌లోనే ప్రమోషన్ ఇప్పిస్తామని తెలియచేశారు. సీఎం హామీ ఇచ్చిన 5500ల పీఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయించి ఈ షెడ్యూల్‌లోనే ప్రమోషన్స్ ఇప్పిస్తామని తెలియచేశారు. త్వరలోనే నూతన హెల్త్‌స్కీం ప్రవేశపెట్టనున్నట్లు తద్వారా ఉపాధ్యాయులకు మేలు జరుగుతుందని తెలియచేశారు. కార్యక్రమంలో జిల్లాలో పనిచేస్తున్న 12మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, 2023సంవత్సరానికి సభ్యత్వనమోదులో జిల్లాను రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలిపినందుకు జిల్లా శాఖచే ఘనసన్మానం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో 12మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండల కార్యవర్గ సభ్యులు, జిల్లా, రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

*జనగామ టౌన్, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :*



ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జాతీయజెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వంశీ, మండల కన్వీనర్ కార్తిక్, నితీష్, రాజు, నరేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిలనే పూజిద్దాం

*జనగామ, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :*



పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అనువుగా ప్రతీ ఒక్కరు మట్టి వినాయకులను పూజిద్దామని లయన్స్‌క్లబ్ జనగామ బి బాయిజ్ అధ్యక్షుడు లగిశెట్టి కిశోర్‌కుమార్ అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో గీతానగర్, ఆర్‌టీసీ చౌరస్తా, బాలాజీనగర్ ప్రాంతాలలో 600మట్టి వినాయకులను వితరణ చేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కన్న శ్రీనివాస్,కోశాధికారి డా.డి.శివశంకర్‌రావు, చార్టర్ అధ్యక్షుడు బి.బాలబర్నాజ్, శ్రీకాంత్, ప్రవీణ్, బాలకృష్ణ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొడిపాక బాలరాజు పాల్గొన్నారు.

## జాతీయజెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజయ్య

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :* తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై ఆదివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి వందనసమర్పణ చేశారు. అదేవిధంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండాకు వందనం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రామ్మూర్తి, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సింగపురం దయాకర్, సర్పంచ్ సురేష్‌కుమార్, మార్కెట్ వైస్ చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఆర్ఐ అర్జున్, మార్కెట్ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## స్వచ్ఛ సర్వేక్షన్‌లో పాలకుర్తికి అవార్డుల పంట

*పాలకుర్తి, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :*



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షన్‌లో మండలానికి చెందిన పలు గ్రామపంచాయతీలకు అవార్డులు అందకున్నాయి. ఆదివారం జిల్లాలో స్వచ్ఛ సర్వేక్షన్‌లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. అవార్డును అందుకున్న వారిలో దర్దెపల్లి, తీగారం, ఈరవెన్ను, గూడూరు గ్రామాల సర్పంచ్‌లు ఇమ్మడి ప్రకాష్, పోగు రాజేశ్వరి, శ్రీనివాస్, ముస్కు నిర్మల చంద్రబాబు ఆధ్వర్యంలో జీపీలు ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా అభినందించి అవార్డులను అందచేశారు.

## అధికారంలోకి తెచ్చి నియంత పాలన విముక్తి కలిగిస్తాం

*బచ్చన్నపేట, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :*



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి కేసీఆర్ నియంత పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగిస్తామని కాంగ్రెస్ సీనియర్‌నాయకులు ఎంపీటీసీ నల్లగోని పుష్పబాలకిషన్, జిల్ల కాంగ్రెస్‌నాయకుడు జంగిటి విద్యానాథ్ అన్నారు. ఆదివారం విజయభేరి సభకు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో వందవాహనాలతో భారీగా బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు అల్వాల రాధ, ఎల్లయ్య, మసూద్, నాయకులు బుచ్చిరాజు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ ఉత్తమ జీపీ అవార్డు

*కొడకండ్ల, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :*



జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి దయాకర్‌రావు, కలెక్టర్ శివలింగయ్య ఆధ్వర్యంలో ఇతర జిల్లా అధికారులు చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ పసునూరి మధుసూదన్, ఉపసర్పంచ్ బోయిని రమేష్, కార్యదర్శి శ్రీనివాస్, స్వచ్ఛ సర్వేక్షన్ ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు అందుకున్నారు. ఇందుకు సహకరించిన గ్రామ ప్రజలకు పాలక మండలికి జీపీ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బహిరంగ సభకు తరలిన లింగాలఘణపురం మండల నాయకులు

*లింగాలఘణపురం, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :*



లింగాలఘణపురం మండలం నుంచి కాంగ్రెస్‌పార్టీ నిర్వహించే విజయభేరి బహిరంగసభకు దొమ్మటిసాంబయ్య సహకారంతో సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య ఆధ్వర్యంలో గ్రామం నుంచి ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, సిరిపురం నుంచి ఎంపీటీసీ బర్ల మాధవి కుమార్ ఆధ్వర్యంలో జీడికల్ గ్రామశాఖ అధ్యక్షులు మహేష్, ఒబీసీ సభ్యులు కొండబోయిన రాజు ఆధ్వర్యంలో సభకు కాంగ్రెస్‌పార్టీ నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో జోగురాజు, గైని ప్రవీణ్, శ్రీధర్, భాస్కర్, సాయి, నాగరాజు, ప్రభాకర్, యాకలక్ష్మి, అబ్బసాయిలు, యూత్‌నాయకులు పాల్గొన్నారు.

**-రఘునాథపల్లి..:** రఘునాథపల్లి మండలం నుంచి హైదరాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభకు రఘునాథపల్లి మండలపార్టీ అధ్యక్షులు కోళ్లరవిగౌడ్, ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్, కర్నె అశోక్, బత్తిని మల్లేశ్, సీనియర్ నాయకులు తరలివెళ్లారు.

**- చిల్పూర్..:** చిల్పూర్ మండలం నుంచి కాంగ్రెస్ బహిరంగ సభకు మండల నాయకులు బయలుదేరారు. ఈసందర్భంగా మండలపార్టీ అధ్యక్షులు గడ్డమీది సురేష్, జిల్లానాయకులు పాశం సురేష్, మండల బీసీసెల్ అధ్యక్షులు కందకోల బాలరాజు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఆగివున్న బస్సును ఢీకొట్టిన అంబులెన్స్

*చిల్పూర్, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :* మండలంలోని నష్కల్‌స్టేజీ వద్ద హన్మకొండ నుంచి జనగామవైపు వెళ్తున్న టీఎస్03 యుబీ 7929నంబరుగల ఆర్‌టీసీ బస్సు ప్రయాణికులను దించుతున్న క్రమంలో గుంటూరునుంచి హన్మకొండలో మృతదేహన్ని తరలించి తిరిగి గుంటూరు వెళ్తున్న ఏపీ07 ఎం3081నంబరుగల అంబులెన్స్ ఆగి ఉన్న బస్సును వెనుకభాగాన ఢీకొట్టడంతో బస్సు వెనుకభాగం అద్దం పగిలిపోగా ఒకరికి తీవ్రగాయాలు కాగా చికిత్సనిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ బి.వినయ్‌కుమార్ తెలిపారు.



# లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం

**-మంత్రి దయాకర్‌రావు**



పాలకుర్తి, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) : సేవా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ ముందుండి సేవచేయడం అభినందనీయమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన లయన్స్‌క్లబ్ సదస్సులో ముఖ్య అతిథిగా మంత్రి దయాకర్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవ చేసే లయన్స్‌క్లబ్‌లో సభ్యునిగా చేరడం గొప్ప అదృష్టమని అన్నారు. లయన్స్‌క్లబ్ స్ఫూర్తితోనే నేను ఎర్రబెల్లి ట్రస్టు ఏర్పాటు చేసి సేవలు చేస్తూ ప్రజాభిమానం చూరగొంటున్నట్లు తెలిపారు. లయన్స్‌క్లబ్ ద్వారా సేవ చేసే వారి జీవితాలు ధన్యమని, సమాజ సేవచేసే వారి కుటుంబాల పిల్లలకు భవిష్యత్ తరాలకు భగవంతుని ఆశీస్సులు లభిస్తాయన్నారు. 320ఎఫ్ జిల్లాకేంద్రం వరంగల్‌లో లయన్స్ సేవా భవనం నిర్మాణంకోసం కావల్సిన అనువైన భూమి ప్రభుత్వం నుంచి ఇప్పించడానికి పూర్తిసమకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో లయన్స్ బాధ్యులు జిల్లా గవర్నర్ ఎన్.వెంకటేశ్వరరావు, మోహన్‌రావు, గోపాలరావు, అమరేందర్‌రెడ్డి, మనోజ్‌కుమార్, చెన్నకిషన్‌రెడ్డి, కన్నపరశురాములు, ఎ.రాఘవరావు, రాజిరెడ్డి, టి.లక్ష్మీ నరసింహారావు, కేపీ.జాన్‌బన్నీ, డా.రాజేందర్‌రెడ్డి, పోకల చందర్, కె.అంజయ్య, వెంకట్‌రెడ్డి, డా.చంద్రశేఖర ఆర్య, ప్రసాదరావు, అజితకుమారన, రాపాక విజయ్ పాల్గొన్నారు.

## స్నేహితునికి కుటుంబానికి ఆర్థికసాయం

జఫర్‌గడ్, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :



మండలంలోని వడ్డేగూడెం గ్రామానికి చెందిన మంచాల సాంబరాజు కొన్నిరోజులక్రితం అనారోగ్య సమస్యలతో మృతిచెందగా జఫర్‌గడ్ జడ్పీపాఠశాల 2001-02 బెన్ష్‌బ్యాచ్‌కు చెందిన మంచాల సాంబరాజు మిత్రులు అతని కుటుంబానికి ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా ఇద్దరు కుమార్తెల పేరుమీద రూ.45వేలు ఫిక్స్ డిపాజిట్ చేసి 5వేల నగదు, 75కిలోల బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు అందించారు. కార్యక్రమంలో సముద్రాల సోమనర్సయ్య, రాజు, అరుణ్, కె.అనిల్, జితేంద్ర, ప్రసాద్, బి.అనిల్,సురేందర్, రామతార, అశోక్, రవి, కిరణ్, కృష్ణ నరేష్, రమేష్, యాదగిరి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కడియంను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

చిల్పూర్, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :



చిల్పూర్ మండల ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని ఆదివారం చిల్పూర్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయడానికి అభ్యర్థి కడియంను కలిసి భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషిచేస్తామని తెలిపామన్నారు. కార్యక్రమంలో వెంకటాద్రిపేట సర్పంచ్ కందుల రఘుపతి, మాలోతు రమేష్‌నాయక్, ఎస్టీసెల్ అధ్యక్షులు నవీన్‌నాయక్, కిష్టాజీగూడెం మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి చేరాలు తదితరులు పాల్గొన్నారు.

## 19లోపు ఓటును నమోదు చేసుకోండి

బచ్చన్నపేట, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) : మండలంలోని ఓటరు నమోదు చేసుకోని 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఈనెల 19వరకు చివరి తేదీ లోపు ఓటును నమోదుచేసుకోవాలని బచ్చన్నపేట తహసీల్దార్ విశాలాక్షీ ఆదివారం తెలిపారు. యువత వెంటనే పుట్టిన తేదీ ధ్రువపత్రం, ఆధార్‌కార్డుతో సమీపంలో గల బీఎల్వో ద్వారా లేదా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదుకు మండలంలో అందరు సర్పంచ్, ఎంపీటీసీలు, తమ గ్రామాలలో ఓటుహక్కులేని ప్రతీ ఒక్కరిని చైతన్యపర్చాలని విజ్ఞప్తిచేశారు.

## మాదిగల హక్కులు అస్తిత్వంకోసం పార్టీలకతీతంగా మాదిగజాతి ఏకం కావాలి

రఘునాథపల్లి, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :



మండలకేంద్రంలో పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఐదవ రోజు నిరసన దీక్షలు మహాజన సోషలిస్ట్ పార్టీ మండల ఇన్‌చార్జి ఇన్‌చార్జి దర్శనాల రవి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య పాల్గొని మాట్లాడుతూ ఎస్సీల రిజర్వేషన్ల వర్గీకరణ కొరకు గత 29సంవత్సరాలుగా మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ అనేక పోరాటాలు చేస్తుందని, ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ జాతి భవిష్యత్ ముడిపడి ఉన్నదని వర్గీకరణ సాధన కొరకు మాదిగ జాతి యువత అంతిమ పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేశ్, కొడిదేటి కుమార్, జిల్లానాయకులు జేరిపోతుల సుధాకర్, రంగ శ్రీనివాస్ సంఘీభావం తెలుపగా వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, నాయకులు మచ్చ అబ్బయ్య, ఎల్లయ్య, నరసింహారావు, భాస్కర్, కృష్ణ, జిల్లానాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబాకు ఉపయోగించే నల్లబెల్లం పట్టిక స్వాధీనం

కొడకండ్ల, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) : మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వద్ద ఆదివారం వాహన తనిఖీలు చేస్తుండగా ఒక అనుమానాస్పద వాహనం బజాజ్ ఆటో దొరకగడంతో దాన్ని తనిఖీ చేయగా అందులో నాటుసారా తయారు చేసేందుకు ఉపయోగించే బెల్లం, పట్టిక లభ్యమైందని, ఆటోను స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను విచారించగా తిరుమలగిరి నుంచి కొడకండ్ల దుకాణంకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 12క్వింటాళ్ల బెల్లం, కింటా పటికను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ శ్రావణ్‌కుమార్, ఏఎస్‌ఐ పీసీ రాజు, రఘుపతి, కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



పాలకుర్తి వార్త

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

తరిగొప్పుల/చిల్పూర్ సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :



మండలంలోని అన్ని గ్రామాలలో జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులు తప్పనిసరిగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లలో వివరాలను నమోదు చేసుకుని అనుమతులు పొందాలని తరిగొప్పుల, చిల్పూర్ ఎస్ఐలు దూదిమెట్ల నరేష్, బొల్లం వినయ్‌కుమార్ తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఊరూరా వాడవాడలోని ప్రధాన కూడళ్లలో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆర్గనైజర్ పేరుతోపాటు ఫోన్‌నంబర్, గణేష్ విగ్రహాల ఎత్తు, నిమజ్జనం చేసే తేదీ, స్థలంను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని పోలీసులకు పూర్తి వివరాలను అందచేయాలని వారు సూచించారు. ప్రజల వద్దనుంచి బలవంతపు చందాలు వసూలు చేయరాదని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా వీలైనంత మేరకు కృత్రిమ రంగులు ఉపయోగించిన విగ్రహాలను కాకుండా మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని కోరారు.

## ఉత్తమ అవార్డుకు ఎంపికైన స్టేషన్‌ఘన్‌పూర్ జీపీ

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :



స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమ అమలులో అలాగే సర్వేక్షన్ సర్వే పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన స్టేషన్‌ఘన్‌పూర్ జీపీ జిల్లాస్థాయి స్వచ్ఛసర్వేక్షన్ గ్రామీణ అవార్డుకు ఎంపికైంది. ఈసందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన ఉత్తమ జీపీలకు అవార్డులను ఆదివారం మంత్రి దయాకర్‌రావు, కలెక్టర్ శివలింగయ్య, ఎమ్మెల్యేలు ముతిరెడ్డి యాదగిరిరెడ్డి, రాజయ్య చేతుల మీదుగా సర్పంచ్ సురేష్‌కుమార్‌కు అవార్డు అందచేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, ఏపీవో ప్రేమయ్య, సింగపురం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జీపీ అవార్డు పొందిన చిల్పూర్ గుట్టసర్పంచ్ రాజ్‌కుమార్

చిల్పూర్, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :



చిల్పూర్ మండలం గుట్ట సర్పంచ్ ఉడ్డెమారి రాజ్‌కుమార్ ఉత్తమజీపీ అవార్డును పొందారు. ఆదివారం జిల్లాకేంద్రంలో జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా సర్పంచ్ మండలంలో చేసిన అభివృద్ధి పనులు, పచ్చనిచెట్లు, పరిశుభ్రత పట్ల సర్పంచ్ రాజ్‌కుమార్‌కు మంత్రి దయాకర్‌రావు, జిల్లా కలెక్టర్ శివలింగయ్య, ఎమ్మెల్యే రాజయ్య, జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీవో మధుసూదనచారి పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి ఆందోళన

*భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:*



భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని పెద్దకుంటపల్లి గ్రామంలో పెళ్లి చేసుకుంటానని మోసం చేసి వ్యక్తి ఇంటి ఎదుట ప్రియురాలు ఆందోళనకు దిగింది. ఆదివారం ఉదయం ప్రియుడి ఇంటికి చేరుకొని వారి ఇంటి ముందర బైఠాయించి తనను వివాహం చేసుకొని న్యాయం చేయాలంటూ డిమాండ్ చేసింది. గ్రామానికి చెందిన గుగులోత్ కృష్ణవేణిని.. ఇదే గ్రామానికి చెందిన భూక్య జంపన్న ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ప్రస్తుతం వివాహం చేసుకోమంటే మొహం చాటేయడంతో ఆమె ఈ ఆందోళనకు దిగింది. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికి తనకు న్యాయం జరగడంలేదంటూ ఆవేదన వ్యక్తం చేసింది. తనకు న్యాయం జరిగేంత వరకు వారి ఇంటి నుంచి కదలనని భీష్మించి కూర్చుంది. కాగా, ఆందోళన చేసే విషయం తెలిసి అప్పటికే జంపన్నతో పాటు వారి కుటుంబీకులు ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారు.

## నిభంధనలను అతిక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి


*భూపాలపల్లి, సెప్టెంబర్17, ప్రభాతవార్త*



భారత రాజ్యాంగంను అతిక్రమించి సీఎంఆర్ఎఫ్ చెక్‌లను అందజేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జీ డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఈ విధానంను నిరసిస్తూ బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను భూపాలపల్లి ఎంఎల్ఏ కాకుండా వారి కుమారుడు, వారి కుటుంబ సభ్యులు అందజేయటం పట్ల తీవ్రంగా ఖండించారు. భూపాలపల్లి ఎంఎల్ఎ ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ పండ్ చెక్‌లను పంపిణీ చేస్తున్నామని ప్రకటించుకోవటం సరికాదన్నారు. ఈ విషయంలో అధికారుల స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ కో కన్వీనర్ చాడ రఘునాద్‌రెడ్డి, నాయకులు చదువు రాంచంద్రారెడ్డి, బట్టు రవి, నిషిధర్‌రెడ్డి, దొంగల రాజేందర్, గీస సంపత్‌కుమార్, మందల రఘునాథ్‌రెడ్డి, కంబాల రాజయ్య, నాంపల్లి కుమార్, గాదం దేవేందర్, కంచం నర్సింహామూర్తి తదితరులు పాల్గోన్నారు.

## మట్టి విగ్రహాల పంపిణీ చేసిన ఆత్మీయత సేవా సోసైటీ

*భూపాలపల్లి, సెప్టెంబర్17, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఆదివారం ఆత్మీయత సేవా సోసైటీ ఆద్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణంను పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను పూజించాలని కోరుతూ సోసైటీ విగ్రహాలను భక్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సోసైటి సభ్యులు బయ్యన మహేందర్, మాటూరి క్రాంతికుమార్, ఫఠాన్‌షాకీర్, బండి శ్రీనివాస్, కర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు

*భూపాలపల్లి, సెప్టెంబర్17, ప్రభాతవార్త*



దేశ ప్రధాని నరేంద్రమోడి జన్మదినంను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఎంఎస్ కార్యాలయంలో వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా, బిఎంఎస్ నాయకులు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ విమోచన దినోత్సవంను పురస్కరించుకొని బిఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ పతాకంను ఆవిష్కరించారు. బట్టు రవి, దొంగల రాజేందర్, పాండ్రాల మల్లేష్, కొండపాక సాంబయ్య, యూసుఫ్, కడారి శంకర్, జనార్ధన్, మల్లారెడ్డి, నర్సింగరావు, అల్లం శ్రీనివాస్, కార్తీక్, కంబాల రాజయ్య, పునీత్‌రావు, నాంపల్లి కుమార్, శ్రీను, వేణు తదితరులు పాల్గోన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను అందజేస్తాం

*భూపాలపల్లి, సెప్టెంబర్17, ప్రభాతవార్త*



భూపాలపల్లిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను అందజేయటం జరుగుతుందని ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి వెల్లడించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో పలువురు జర్నలిస్టులు ఎంఎల్ఎను కలసి పుష్పగుచ్చం అందజేసి ఇండ్ల స్థలాలను కేటాయించాలని కోరారు. జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న 37 మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను లాటరీ పద్దతిలో అందజేయటం జరుగగా ఈనేపద్యంలో కమిటీ కన్వీనర్ తిక్క ప్రవీణ్ ఆద్వర్యంలో జర్నలిస్టులు ఎంఎల్ఎను కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రంజిత్, అల్లం హరి, ఎర్రం సతీష్, బండారి రాజు, విజయ్, బెల్లం తిరుపతి తదితరులు పాల్గోన్నారు.

## పసరలో ఘనంగా విశ్వకర్మ జయంతి.

*గోవిందరావుపేట, ప్రభాతవార్త:*

ఆదివారం విశ్వకర్మ భగవాన్ జయంతిని పసరగ్రామంలోని వీరబ్రహ్మేంద్రస్వామి గుడిలో నిర్వహించడం జరిగింది. పూజారి బ్రహ్మశ్రీ ఉపేంద్రచారి ఆధ్వర్యంలో స్వయం సంబుధుడు విశ్వకర్మ భగవాన్‌కి పూజ నిర్వహించి దూప దీప నైవేద్యాల సమర్పించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని పస్రా విశ్వ బ్రాహ్మణులు వేడుకున్నారు. పూజ కార్యక్రమాన్ని ఉద్యేశించి పూజారి ఉపేంద్రచారి మాట్లాడుతూ, విశ్వకర్మ జయంతిని ఆదివారం వర్క్‌షాప్‌లు, ఇతర కార్యాలయాలను పూర్తిగా శుభ్రం చేసి అలంకరిస్తారని, లార్డ్ విశ్వకర్మ విగ్రహాలు లేదా చిత్రాలను పూలతో, దండలతో అలంకరించి పూజ మరియు ప్రసాదం లార్డ్ విశ్వకర్మ గౌరవార్థం ప్రత్యేక పూజ నిర్వహిస్తామని, భక్తులు పుష్పాలు, పండ్లు, స్వీట్లు మరియు ఇతర సాంప్రదాయ నైవేద్యాలను దేవుడికి సమర్పిస్తారని, ఆచారాలను అనుసరించి వేద మంత్రాలను పాటిస్తామని అన్నారు. విశ్వకర్మ జయింతి హస్తకళ మరియు పారిశ్రామిక పనులతో ముడిపడి ఉన్నందున, ఈరోజున పనిముట్లు, యంత్రాలు మరియు సామాగ్రిని కూడా పూజిస్తామని, వాటిని శుభ్రం చేసి, పూలతో అలంకరిస్తారని, వారి సరైన పనితీరు మరియు ఆశీర్వాదం కోసం ప్రార్థనలు చేసి, విశ్వకర్మ జయంతిని జరుపుకోవడానికి జరుపుకోవడానికి, ఒకే వర్తకానికి లేదా వృత్తికి చెందిన వ్యక్తులు తరచుగా కలిసి వస్తారని, ఈ సంఘటనలు సమాజంలోని సభ్యుల మధ్య ఐక్యత మరియు సోదర భావాన్ని పెంపొందిస్తుందని, పూజల అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేస్తామని, ఇది శుభప్రదంగా పరిగణించబడుతుంది అని మరియు దీవేనలు, శ్రేయెస్సును తెస్తుందని నమ్ముతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మనుమయ సంఘం రాష్ట్ర నాయకులు సిగ్గోజు రవీంద్రచారి, విశ్వబ్రాహ్మణ సంఘం మండల ఉప అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్‌చారి, వెంకటాచారి, చిదంబరం, రాము, రామాచారి, వెంకన్న, కోటి ప్రసాద్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు వేశారు డ్రైనేజీలు మరిచారు

### కొన్ని చోట్ల అవీ కరువే

### ఇది పరకాల పురపాలకుల అభివృద్ధి

*పరకాల, ప్రభాతవార్త*

పరకాల పురపాలక సంఘం పరిధిలో అభివృద్ధి అనేది అస్తవ్యస్తంగా నిలుస్తోంది. పట్టణంలోని ప్రధాన రహదారి అయిన మార్కెట్ నుండి పరకాల ఎస్సీ కాలనీ వరకుసీసీ రోడ్డు వేశారు. అలాగే అమరవీరుల మైదానం నుండి గండ్రవాడ, దమ్మన్నపేట చలివాగు వరకు సీసీ రోడ్డు ఇటీవల పూర్తి చేశారు. ఈ క్రమంలో బస్‌స్టేషన్ చౌరస్తాసెంటర్ నుండి పిఎస్ఐ చర్చి వరకు రోడ్డు నిర్మాణం చేశారు. ఇది సరే ఆ రహదారులలో పరకాల పాత తాలూకా కాలం నుండి గ్రామ పంచాయితీగా రూపాంతరం చెందిన తర్వాత నిర్మించిన డ్రైనేజీలు శిథిలమై ఉన్న తొలుత వాటిని నిర్మించి సీసీ రోడ్డు నిర్మాణం చేయడం పట్ల అప్పట్లో విపక్షాలు ఆరోపణలు చేశాయి. దరిమిలా ఇప్పటికీఆ ప్రధాన రహదారులలోని డ్రైనేజీలతో పాటు అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ అద్వానంగా మారింది. ఆ ప్రధాన రహారాదుల్లోని డ్రైనేజీలు చాలా చోట్ల కూలిపోయి మరికొన్ని ప్రాంతాల్లో ఏ ఇంటి బురద నీరు ఆ ఇంటి ముందే నిలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీలు పూడుకుపోయి దర్శనమిస్తాయి. విచిత్రమేమిటంటే కౌన్సిలర్‌ల ఇంటిముందున్న డ్రైనేజీ పొడుకుపోయిన మరమ్మత్తు చేయించే దిక్కులేదని ప్రజలు వాపోతున్నారు. అలాగే బస్‌స్టేషన్ చౌరస్తా సెంటర్ నుండి వేసిన రహదారిలో సైడ్ కాలువలు పూడ్చేసి ఆటోల అడ్డాగా మార్చిన మరమ్మత్తు చర్యలు శూన్యం. ఇటీవల కురిసిన వర్షాలకు కాలేజీ ప్రహరీ గోడ కూలి డ్రైనేజీ పూడ్చి వేసింది. దాంతో వరద నీరు ఇండ్లలోకి ప్రవహించింది. లోతట్టు కాలనీల్లో సీసీ రోడ్లు డ్రైనేజీలు కరువే...పరకాల పురపాలక పరిధిలో 22 కౌన్సిలర్ స్థానాలు ఉన్నాయి. ప్రధానంగా ముగ్గురు కౌన్సిలర్ పరిధిలో లోతట్టు ప్రాంతాలు కొన్ని అభివృద్ధికి దూరంగా వెలి వేయబడ్డాయి. అందులో శ్రీనివాస్ కాలనీ, మమతా నగర్, మాదారం కాలనీలు, వీటిలో శ్రీనివాస్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థలేదు. అలాగే మమత నగర్‌లో కొన్ని రహదారుల్లో మాత్రమే సీసీ రోడ్లు వేశారు. అయితే ఆ కాలనీలో ఒక ప్రాంతంలోనూ డ్రైనేజీ నిర్మాణం ఈ దశాబ్ది కాలంలో ఇప్పటి వరకు జరగలేదని ఆ కాలనీవాసులు పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే ఆ ప్రాంతవాసులు జడుసుకునే పరిస్థితి నెలకొంది. అయినా పాలకులు చీమకుట్టినట్లుగా అనిపించడం లేదని వాపోతున్నారు. ఇకనైనా లోతట్టు ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు

*పరకాల, ప్రభాతవార్త*

దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదిన సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికిముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి హాజరై బిజెపి నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో బలంగా తయరయ్యిందన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా చేశారన్నారు. శత్రుదేశాలు మన దేశం వైపు కన్నెత్తి చూడాలంటేనే భయపడే విధంగా ప్రధాని నరేంద్రమోడీ నిర్ణయాలు ఉన్నాయన్నారు. ఆర్ధిక విదానాలతో పాటు రక్షణ రంగంలో దేశంప్రపంచ అగ్రదేశాలతో పోటీ పడుతోందన్నారు. ప్రధాని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ మేరకు పరకాల సివిల్ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నరేంద్రమోడీ జన్మదిన వేడుకల సందర్భంగా బాసాని సోమరాజు, బలభద్ర రాజు, గునుగంటి రఘుపతి, కానుగుల గోపీనాథ్, ప్రభుత్వహాస్పిటల్‌లో రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్‌లాల్, కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి, పట్టణ కోశాధికారి మంతెన సంతోష్, బిజేవైఎం నాయకులు పున్నం అశోక్ పాల్గొన్నారు.

## పాల్వంచ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత గణేష్ మట్టి విగ్రహాల పంపిణీ

### -ముఖ్యఅతిథిగా పాల్గొన్న కె.వి.రంగా కిరణ్

*పాల్వంచ ప్రభాతవార్త:*

పాల్వంచ గణేష్ ఉత్సవ కమిటీ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆర్కే చారిటబుల్ సర్వీస్ సొసైటీ సౌజన్యంతో గణేష్ మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్కే చారిటబుల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవి రంగా కిరణ్ హజరై, ఉచిత మట్టి విగ్రహాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మట్టి విగ్రహాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ వాటిని ప్రజలు ఉచితంగా అందించాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# అంగన్వాడీల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్17, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా గత వారం రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్లను రెగ్యులర్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్ననాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అంగన్వాడీల సమ్మె శిభిరానికి చేరుకొని మద్దతు ప్రకటించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు కళ్లకు గంతలు కట్టుకొని వినూత్నంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమ సమయంలో సిఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే కాంట్రాక్ట్ అనే పదమే లేకుండా అందరిని రెగ్యులర్ చేస్తానని అన్నారన్నారు. అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడుస్తున్నా నేటి వరకు ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. శనివారం రోజు సంబందిత అధికారులను అంగన్వాడీ సెంటర్‌లకు పంపించి సెంటర్‌ల తాళాలు పగులగొట్టడం దుర్మార్గమైన చర్య అని తీవ్రంగా మండిపడ్డాడు. మీరు అధికారాన్ని అడ్డంపెట్టుకొని ఇలాంటి చర్యలకు పాల్పడితే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వెంటనే వారిని రెగ్యులర్ చేసి కనీస వేతనాన్ని అమలు చేయాలని లేనిపక్షంలో అంగన్వాడీలు ఏ ఉద్యమం చేసినా వారి వెనుక మేము ముందువరుసలో ఉండి పోరాటానికి అండగా ఉంటామని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ కోర్‌కమిటీ సభ్యుడు ధరావత్ మోతీలాల్, జిల్లా అధ్యక్షుడు నందులాల్‌నాయక్, ప్రధాన కార్యదర్శి రాంబాబు, సురేష్‌నాయక్, బానోత్ రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ సమైక్యత దినోత్సవ వేడుకలు

మరిపెడ, సెప్టెంబర్17, ప్రభాతవార్త

మరిపెడ మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆదివారం తెలంగాణ సమైక్యత దినోత్సవ వేడుకలు అంగరంగ వైభంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి అరుణరాంబాబు, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు సైదులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంతో డాక్టర్ కందాల ప్రవీణ్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి వీరాసింగ్, పోలీస్‌స్టేషన్‌లో సిఐ రాజు, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపివో శిరీష, వ్యవసాయ పరపతి కార్యాలయంలో సోసైటి చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ వేడుకలను తిలకించేందుకు డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ ఎంపిపి గాదె అశోక్‌రెడ్డి, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, రాంబాబు, వెంకన్న, మహేందర్‌రెడ్డి, బాలాజి, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



అనంతరం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ సింధూరకుమారి ఆధ్వర్యంలో స్వచ్ఛత లీగ్ సీజన్ 2020 కార్యక్రమంలో భాగంగా కాలుష్యరహిత, పర్యావరణాన్ని పరిరక్షించడం, విద్యార్థులు మట్టి విగ్రహాలతో మానవహారం నిర్వహించి కాళి ప్రదేశాల్లో మొక్కలు నాటారు.



### సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను కొనసాగించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట 75వ వార్షికోత్సవ సభను స్థానిక భార్గవ్‌ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజన్న అధ్యక్షతన జరిగిన సభలో వీరయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1946 నుండి 1951అక్టోబర్ 21వరకు కొనసాగిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా నిజాం సర్కార్ తెలంగాణను భారతదేశంలో విలీన ం చేయకుండా నైజాం సర్కార్ ఉస్మాన్ అలీఖాన్ ఆధ్వర్యంలో ఉంచుకున్నారన్నారు. ఈ పోరాటంలో నైజాం సర్కార్ 1500మందిని బలి తీసుకొగా కాంగ్రెస్ నెహ్రూసర్కార్ 2500మందిని కాల్చివేసిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4000మంది బలిదానం అయ్యారాన్నరు. భూమికోసం భుక్తికోసం సాగిన పోరాటంలో సుమారు 10లక్షల ఏకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యునిస్టు పార్టీలకు ఉందన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కందాల రమేష్, గంధసిరి పుల్లయ్య, అల్లి శ్రీనివాస్‌రెడ్డి, కొండ ఉప్పలయ్య, నాయకులు పసుపులేటి యాదగిరి, మధుసూదన్, ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వెట్టిచాకిరిని ప్రతిఘటించిన పోరాటం

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

ఆనాటి వెట్టిచాకిరిని ప్రతిఘటించిన పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అని సిపిఎం మండలపార్టీ అధ్యక్షుడు దుడ్డెల రాంమూర్తి అన్నారు. సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఆదివారం మండలంలోని అమనగల్ శివారు బలరాంతండాలో అనిమి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. 1946లో ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటం జరుగుతున్న కాలంలోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఈ పోరాటం ఫలితంగానే హైద్రాబాద్ రాజ్యం భారతదేశంలో విలీనం కాక తప్పలేదన్నారు. ఎర్రజెండా నాయకత్వంలో సాగిన ఈ పోరాటం గురించి ఇప్పుడు బిజెపి ఒక బాష్యం చెబుతుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజలంతా తమ హక్కుల సాదన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ జోగ్యనాయక్, చేపూరి గణేష్, నాగేల్లి సురేష్, మంకి, గోపి, కిషన్‌రావు, శంకర్, రమేష్, ఉమ, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

–కాగా మండలంలోని ముడుపుగల్ గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి తండ సందీప్ జెండా ఎగురవేసి



మాట్లాడుతూ.. రాష్ట్రంలో అసలైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందడంలేదన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ కుటుంబపాలనను సాగిస్తున్న సిఎం కేసీఆర్‌కు రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పొలగాని శ్రీను, తండా సతీష్, శేఖర్, విజయ్, వినయ్, శ్రీకాంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ కార్యాలయంలో సమైక్యత దినోత్సవం

మహబూబాబాద్, ప్రభాతవార్త

తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, జిల్లా బారాస పార్టీ కార్యాలయంలో ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలందరు జాతీయ సమైక్యత బావాన్ని పెంపొందించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎం.డి ఫరీద్, ఎంపిపి మౌనిక, జెడ్పిటిసి ప్రియాంక, మార్నేని వెంకన్న, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, గద్దె రవి, గోగుల రాజు, చిట్యాల జనార్ధన్, నాయిని రంజిత్,



పాషా, తేళ్ల శ్రీను, సుదగాని మురళి, ముత్యం వెంకన్న, రఘు, వెంకన్న, సలీం, శివ, యాదగిరిరావు, జన్ను మహేందర్, లక్ష్మణ్, రావిష్, బారాస నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు గృహలక్ష్మిలో 5శాతం రిజర్వేషన్ కల్పించాలి

కురవి, సెప్టెంబర్17, ప్రభాతవార్త

గృహలక్ష్మి పథకంలో దివ్యాంగులకు 5శాతం వాటా కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేధిక జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మాట్లాడుతూ.. దివ్యాంగులకు రేషన్ కార్డు, ఆధార్‌కార్డు లేకున్నా అర్హులుగా గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో ముత్తినేని సీతారామయ్య, బత్తిని వెంకన్న, ముల్క మహేష్, రచ్చ ఉప్పలయ్య, దోసపాటి వీరన్న, బుక్క వీరన్న, జగలం మోహన్‌రావు, బుక్క అశోక్‌కుమార్ , కర్నాటి మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## విజయభేరి సభకు తరలిన శ్రేణులు



మహబూబాబాద్, సెప్టెంబర్17, ప్రభాతవార్త

జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో జరుగుతున్న విజయభేరి సభకు మండలంలోని వి.ఎస్ లక్ష్మిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు మీసాల వెంకన్న, గుగులోతు బాలాజీ, పుణ్యపుర్తి మల్లయ్య, జర్పుల రవి, పచ్చిపాల లింగన్న, గుండుబోయిన సత్యనారాయణ, కొండ నర్సయ్య, రవి, సురేష్, యాకాంతం, ఆనంద్, అజారుద్దిన్, మంగ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం



కురవి, సెప్టెంబర్17, ప్రభాతవార్త

మండలకేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సరస్వతి, ఎంపివో రఘుపతిరెడ్డి, ఎపివో యాకాంబ్రం, బిఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, మండల కోఆప్షన్ సభ్యులు యాకుబి, ఎంపిటిసి చిన్నం భాస్కర్, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

కురవి, సెప్టెంబర్17, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్17ను విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని బిజెపి మండలపార్టీ అధ్యక్షుడు రామోజు నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం విమోచన జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశానికి ఆగస్టు 15,1947న స్వాతంత్ర్యం లభిస్తే సెప్టెంబర్17,1948న నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విమోచన జరిగిందన్నారు. ఆ రోజును తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం విచారకరం అన్నారు. తెలంగాణ అమరవీరుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పెంటయ్య, రేషబోయినకృష్ణ, రాంబాబు పాల్గొన్నారు.

## మతసామర్యంగా గణపతి ఉత్సవాలు జరుపుకోవాలి

కురవి, సెప్టెంబర్17, ప్రభాతవార్త



గణపతి నవరాత్రి ఉత్సవాలను మతసామ ర్యంగా జరుపుకోవాలని మహబూబాబాద్ రూరల్ సిఐ రమేష్, ఎస్సై గోపిలు అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. భారతదేశం లౌకిక రాజ్యమని, హిందు ముస్లిం, క్రిస్టియన్ సొదరులు గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకొని మతసామరస్యానికి ప్రతీకగా నిలువాలని కోరారు. ఉత్సవ కమిటీ బాధ్యులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

# తుక్కుగూడ తరలివెళ్ళిన పార్టీ నాయకులు,కార్యకర్తలు

నెల్లికుదురు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

హైద్రబాద్‌లోని తుక్కుగూడలో నిర్వహించే కాంగ్రేస్ పార్టీ విజయభేరి సభకు మండలంలోని వివిధ గ్రామాల నుండి 40వాహానాల్లో 5వందల మంది పార్టీ నాయకులు,కార్యకర్తలు తరలివెళ్ళినట్లు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి తెలిపారు.మండలంలోని వివిద గ్రామాల నుండి వచ్చిన వాహానాలను రామకృష్ణ క్రాస్‌రోడ్డు వద్దనుండి బయలుదేరుతుండగా జెండా ఊపి ఆయన మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తండాలు, గ్రామాలు, పట్టణాలు, నియోజక వర్గాల్లోని ప్రజలు కాంగ్రేస్ పార్టీని అధికారంలోకి తీసుకరావడానికి తహతహలాడుతున్నారన్నారు. హైద్రబాద్‌లో నిర్వహించబోతున్న సభకు కనివిని



ఎరుగని రీతిలో 10లక్షల మందితో సభ విజయవంతం కానుందన్నారు.రాబోవు ఎన్నికల్లో మహాబాద్ గడ్డపై కాంగ్రేస్ జెండా ఎగురవేస్తామన్నారు. మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు, ఇట్టి దేవేందర్‌రెడ్డితోపాటు వందల సంఖ్యలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యతిరేఖంగా మాలమహానాడు యుద్ధం

నెల్లికుదురు,సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణనకు వ్యతిరేఖంగా డిల్లి వేదికగా జాతీయ మాలమహానాడు యుద్దానికి సిద్దమౌతున్నట్లు మాలమహానాడు జాతీయ పోలీట్‌భ్యూరో చైర్మెన్ అశోద బాస్కర్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మండల అధ్యక్షులు కారెం ప్రశాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ....కేంద్రప్రభుత్వం తీసుకున్న ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని వ్యతిరేఖిస్తు మాలమహానాడు ఆధ్వర్యంలో ఈ నెల 20 నుండి 23 వరకు డిల్లిలోని కేంద్రప్రభుత్వ పెద్దలను కలిసి విషయాలపై చర్చించడం జరుగుతుందన్నారు.భారత అత్యున్నత న్యాయస్దానం సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా కేంద్రప్రభుత్వం వ్యవహరించడం సరికాదన్నారు. జిల్లా అధికారి ప్రతినిధి చిట్టిమల్ల మహేష్,డివిజన్ అధ్యక్షులు గొడిషాల నవీన్,జిల్లా నాయకులు పప్పుల వెంకన్న, బాగ్యలక్ష్మి, రాకేష్,గార రామచంద్రు, అనీల్,యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ డిమాండ్లను నెరవేర్చాలి

నర్సింహులపేట,సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని స్ధానిక జడ్పిటీసి భూక్య సంగీత అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జడ్పి నిధులు రూ.10లక్షలతో చేపట్టిన సిసిరొడ్డు పనులను ప్రారంభించారు.అనంతరం అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించి,మోడీ జన్మదినం సందర్భంగా పండ్లను పంపిణీ చేసి,బొజ్జన్నపేట జర్నలిస్టు కాశయ్యను పరమార్శించారు. ఈ కార్యక్రమంలో బాజపా జిల్లా నాయకులు చీకటి మహేష్‌గౌడ్, తాడ పూర్ణచందర్‌రెడ్డి, అల్లం సాయికుమార్, రాణిరెడ్డి, వెంకటేశ్వర్లు, సంతోష్,బిఅర్‌ఎస్ నాయకులు కొత్త రవీందర్‌రెడ్డి,నెలకూర్తి సత్తిరెడ్డి,వేముల రాంరెడ్డి,వెంకట్రాం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరి సభకు వెళ్లిన కాంగ్రెస్ నేతలు

పెద్దవంగర, సెప్టెంబర్17, ప్రభాతవార్త

హైద్రాబాద్‌లోని తుక్కుగూడలో కాంగ్రెస్‌పార్టీ నిర్వహించే విజయబేరి సభకు పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు భారీగా బయలుదేరారు. వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయపాల్‌రెడ్డి, జాటోతు వెంకన్న, దంతాలపల్లి రవి, బండారు వెంకన్న, ఉపేందర్, ఎల్లయ్య, సైదులు, శ్యామ్, శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, వినోద్, ఆవుల మహేష్, సమ్మయ్య, సతీష్, శ్రీనాధ్, సతీష్, ఉప్పలయ్య, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి పథకాలు అందుతాయి

ఇనుగుర్తి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



అర్హులందరికి దళితబంధు,గృహాలక్ష్మి పథకాలు అందుతాయని, మాదిగలను విచ్చిన్నం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని,ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను గెలిపించుకోవడమే తమ లక్ష్యమని బిఅర్‌ఎస్ నాయకులు చెడుపాక యాకుబ్,వెంకన్న,జల్లె అశోక్‌లు అన్నారు. ఆదివారం మండలంలోని చిన్ననాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..కొంతమంది బిఅర్‌ఎస్ పార్టీ అని చెప్పుకుంటూ సొంతలబ్దికోసమే పథకాలను అర్హులకు ఇవ్వడం లేదని తప్పుడు ప్రచారంతో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను తప్పుపట్టడం సరికాదన్నారు. కానీ అనాయకుడు అంగన్‌వాడీ భవనాన్ని స్వంత ఇంటిలా వాడుకుంటున్నారని ఆరోపించి,వెంటనే భవనాన్ని గ్రామపంచాతీకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెడుపాక రామస్వామి,కముటం నాగన్న, దర్గయ్య,నరేష్, అశోక్,మల్లమ్మ,సిఎచ్ రమేష్,సుమన్,ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు దిగుతాం

తొర్రూరు రూరల్, సెప్టెంబర్17, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పట్టించుకోకుంటే మరోసారి సమ్మెకు దిగుతామని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. ఆదివారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. గత రెండు నెలల క్రితం గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె చేయగా రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమ్మె విరమించండి సమస్యలు పరిష్కారిస్తామని చెప్పి నేటి వరకు కనీసం స్పందించలేదన్నారు. నిర్లక్ష్యానికి నిరసనగా సెప్టెంబర్ 21న సమ్మె నోటిసు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడియ బీకు, మండల అధ్యక్షుడు గుండాల సోమనర్సయ్య, మాలోతు యాకయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సమైక్యత దినోత్సవం

పెద్దవంగర, సెప్టెంబర్17, ప్రభాతవార్త

తెలంగాణలో రాచరిక పాలన నుండి విముక్తిపొందిన సందర్భంగా తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు ఎంపిపి ఈదురి రాజేశ్వరి అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, పార్టీ కార్యాలయల్లో జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి సుదీర్, ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డి, ఎస్సై రాజు, పాలకుర్తి ఆలయ చైర్మన్ రాంచంద్రయ్యశర్మ, మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, యాదగిరిరావు, ఎంపిటిసి ఎర్ర సబిత, సర్పంచ్ ధరావత్ భీమా, వెంకన్న, సంజయ్, బోనగిరి లింగమూర్తి, సోమయ్య, గంగాదర్, వీరనన, దస్రు, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, మల్లికార్జునచారి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## తెలంగాణ అంటేనే పోరాటగడ్డ : బిజేపి

### కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు సురేందర్‌రెడ్డి

నెల్లికుదురు,సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



తెలంగాణ అంటేనే పోరాటగడ్డ అని నిజాంలను తరిమికొట్టి,భారతదేశంలో హైద్రాబాద్ వీలినమైన సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకున్నట్లు కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు బీరవెళ్ళి సురేందర్‌రెడ్డి తెలిపారు.ఈ మేరకు బిజేపి పార్టీ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఇప్పుడు కాదు,ఎప్పుడు పోరాటాలు చేసే తమకు కావల్సింది సాధించుకున్నారు.ఈ గడ్డమీది ప్రజలు నిజాం కాలంలో భూస్వాముల దౌర్జన్యాల వల్లపుట్టి పెరిగిన ఊళ్ళొనే ప్రజలు బానిసలుగా,రైతులు జీతం లేని కూలీలయ్యారన్నారు.వెట్టి చాకిరి కొన్ని కుటుంబాలకు తరాల తరబడి శాపమైందని,ఇలాంటి ఎన్నో కారణాల వలన తెలంగాణ సాయిధ పోరాటం మొదలైందన్నారు.ప్రజల్లో వచ్చిన వ్యతిరేఖతే హైద్రబాద్ సంస్థాన్ భారతదేశంలో విలీనం కావడానికి ముఖ్య కారణమైందని కొద్దిపాటి చరిత్రను తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెల్కాచి నాగయ్యశాస్త్రి,కొత్త సమ్మిరెడ్డి,గార్లపాటి దేవేందర్‌రెడ్డి,బాను ప్రసాద్, కొత్త రాంచంద్రారెడ్డి,శీలం శీనయ్య, రాకేష్,గుండ్లపల్లి రాములు, కొత్త మల్లయ్య,గోపయ్య, లక్ష్మయ్య,ఐలయ్య,వెంకన్న,వాసు తదితరులు పాల్గొన్నారు.

## బాదితురాలిని ఎమ్మెల్యే పరామర్శా


నెల్లికుదురు,సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహిమాన్ సతీమణి ఎండి షాజహనిబేగం ఇటీవల గుండెకు సంబందిత సమస్యతో గుండె ఆఫరేషన్ చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న క్రమంలో స్ధానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ వారి స్వగృహానికి వెళ్ళి పరమార్శించి,ఆరోగ్యానికి సంబందించిన పలు జాగ్రత్తలు,సలహాలు అందచేసి,కష్ట సుఖాల్లో అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్ధానిక సర్పంచ్ యాదగిరిరెడ్డి,నాయకులు పరుపాటి వెంకట్‌రెడ్డి,వెన్నాకుల శ్రీనివాస్,ఎచ్ శ్రీనివాస్,అశ్వీన్ తదితరులున్నారు.

## జాతీయ సమైఖ్యతకు నిదర్శనం తెలంగాణ

నర్సింహులపేట,సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



జాతీయ సమైఖ్యతకు నిదర్శనంగా తెలంగాణ ప్రాంతం నిలిచిందని ఎంపిపి టేకుల సుశీలయాదగిరిరెడ్డి అన్నారు.ఆదివారం సెప్టెంబర్ 17న జాతీయ సమైఖ్యత దినొత్పవంగా గుర్తించి ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడంతో రాష్ట్రప్రభుత్వ కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సంజీవ,ఎంపిడిఓ భారతి,ఎస్సై సతీష్‌తోపాటు వివిద శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విలీనం కాదు విమోచన కాదు ముమమ్మాటికి విద్రోహమే : సిపిఐ ఎంఎల్

కొత్తగూడ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

తెలంగాణ లో ఫ్యూడల్ భూస్వామ్య వ్యవస్థ కూలి పోకుండా అడ్డుకున్నదే సెప్టెంబర్ 17ను విలీనం కాదు విమోచన కాదు ముమ్మాటికి విద్రోహమే అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పాలడుగు కృష్ణ పార్టీ కార్యాలయంలో ఈ శ్రీశైలం అధ్యక్షతన విద్రోహ సదస్సును నిర్వహించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులులైన అమరవీరులకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రూర నిజాం రాజ్యంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు మృగ్య మై వెట్టి చాకిరీ అమలైనప్పుడు దాన్ని తుదముట్టించడానికి తెలంగాణ సాయుధ పోరాటం 1948 జులై 4 న దొడ్డి కొమురయ్య హత్యతో ప్రారంభమయిందన్నారు. నిజాం ఆగడాలకు వ్యతిరేకంగా ప్రధానంగా తెలుగు భాషా వికాసం కోసం, తెలుగు మాధ్యమం కోసం ఆంధ్ర మహాసభ ఏర్పాడిందని దీనికోసం మాడపాటి హనుమంతరావు లాంటి పెద్దలు 20వ శతాబ్దం ప్రారంభం నుండే గొప్ప ఉద్యమాలు సాగించారన్నారు. ఆంధ్రమహాసభ తో కమ్యూనిస్టు పార్టీగా రూపాంతరం చెంది దున్నేవాడికే భూమి అను నినాదంతో ఉద్యమించడమే కాకుండా నిజాం రాచరిక నియంతృత్వ సర్కార్‌ను కూల్చివేసిన



దశకు చేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లన్న, బూర్క బుచ్చిరాములు, గట్టి సురేందర్, జోగ రణధీర్, గజ్జి సోమన్న, ఆగబోయిన నర్సక్క, యాదగిరి యుగేందర్, సిద్దబోయిన జీవన్, పసునూరి రాజమల్లు, ఈసం జగ్గారావు, సారన్న, దేవులపల్లి మంగన్న, ఇర్ప ముత్తయ్య, ముల్కం పోతక్క, రాసమల్ల శ్రీను, ఈసం పగడయ్య, సరోజన, రమ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



కేసముద్రం రూరల్, సెప్టెంబర్17, ప్రభాతవార్త

ఇటీవల మండలంలోని అర్పనపెల్లి గ్రామానికి చెందిన షేక్ అమీర్‌పాషా క్వారీలో పనిచేస్తూ బాంబ్ బ్లాస్ట్‌లో మరణించగా ఆదివారం ఎమ్మెల్యే శంకర్‌నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అధైర్యపడొద్దని ధైర్యం చెప్పారు. అనంతరం ఇటీవల ఇల్లు కాలిపోయిన చెన్నబోయిన సతీష్‌ను పరామర్శించి ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట ఎంపిపి, జెడ్పిటిసి, మండలపార్టీ అధ్యక్షుడు, కార్యదర్శులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## ఓటమి భయంతోనే చంద్రబాబు నాయకుడిపై తప్పుడు కేసులు



కొత్తగూడ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఓటమి భయంతోనే నారా చంద్రబాబు నాయుడి పై తప్పుడు కేసులు పెట్టించి జైలుకు పంపడం నిరసిస్తూ కొత్తగూడ మండల కేంద్రంలో టీడీపీ మండల నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు గట్టి సుధాకర్ మాట్లాడుతూ చంద్రబాబానాయుడు చేసిన అభివృద్ది పనులను జీర్ణించు కోలేని వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతో తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపడం దిగజారుడు పని అని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో భానోతు భద్రు, లక్ష్మణ్, జర్పులు, రవి, అజ్మీర కుమార్, జర్పుల నాజ్యా, మల్లెలి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. తహసిల్దార్ అల్లం రాజకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పతాక వందనం స్వీకరించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. రజాకర్ల నుండి నేటి వరకు తెలంగాణ పోరాట చరిత్రను వల్లే వేశారు. నేటి తెలంగాణను చక్కది ద్దుకోవలసిన బాధ్యత పౌరు లందరికీ ఉందని అన్నారు. ఈ కార్యక్ర మంలో కార్యాలయ సిబ్బందితో పాటు పసర పోలీసులు స్థానిక పౌరులు పాల్గొన్నారు.

## గోవిందరావుపేట మండల కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలు



గోవిందరావుపేట ప్రభాతవార్త:

గోవిందరావుపేట మండల కేంద్రంలో స్వచ్ఛత హీసేవా పక్షోత్సవాలు నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ లక్ష్మీ జోగానాయక్ తెలిపారు. సెప్టెంబర్ 15వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకు గ్రామంలో గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం జాతీయ సమైక్య దినోత్సవం పురస్కరించుకొని గ్రామపంచాయితీలో జాతీయ జెండాను ఎగురవేసినట్లు తెతియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీ జోగా మాట్లాడుతూ స్వచ్ఛత ఈహీ సేవా కార్యక్రమం ఆదివారం 9వ వార్డులో శ్రమదానంలో భాగంగా పూడ్చడం జరిగిందని, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ అధికారులు సిబ్బంది, గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా, వచ్చి దారిపోడిన ఉన్న రోడ్డుకు ఇరువైపులా ఉన్న వేపుగా పెరిగిన మొక్కలను తొలగించడం జరిగిందని అన్నారు. గ్రామ ప్రజలు మహిళా సంఘాల నాయకులు, అందరూ ఆహ్వానితులే అని మన గ్రామం పరిశుభ్రతలో మొదటి స్థానంలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి దే గల శంకర్, ఉప సర్పంచ్ హనుమంతరావు, బిల్ కలెక్టర్ అశోక్, గ్రామ పంచాయితీ సిబ్బంది, మహిళా సంఘాల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆదివాసీ సర్పంచ్‌పై నమోదు చేసిన కేసును ఉపసంహరించాలి


-ఆదివాసీ విద్యార్థి సంఘం



ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ఒక టీచర్‌ను కేటాయించమని నెలలు తరబడి తిరిగి చివరకు నిరసన వ్యక్తం చేస్తే సహించలేని డిప్యూటీ డైరెక్టర్‌ను సర్పంచ్‌పై కేసు పెట్టమని ఆదేశించడం శోచనీయమని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్నిబెల్లి గణేష్, జిల్లా అధ్యక్షుడు దబ్బగట్ల శ్రీకాంత్‌లు ఆరోపించారు. ఆదివాసీ సర్పంచ్ కొర్సా నర్సింహమూర్తిపై ఇప్పటికే ఏ పోలీసు అధికారులు, డీడీ అయిన ఒకరిద్దరు విలేకర్ల బెదిరింపులకు పాల్పడుతున్నారని, వారు తమ పద్ధతిని మార్చుకోవాలని, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, డీడీ తక్షణమే సర్పంచ్‌పై నమోదు చేసిన కేసును వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెసా చట్టం అనుసరించి విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై హై కోర్టు, మానవ హక్కుల కమీషన్‌ను ఆశ్రయించి లీగల్‌గా ఎదుర్కొంటామని, ఆదివాసీలను ఏకం చేసి ఐటిడిఏను ముట్టడించి తమ హక్కులను సాధించుకుంటామని అన్నారు.

## గట్టమ్మను దర్శించుకున్న పొదెం దంపతులు



ములుగు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :

తెలంగాణ స్టేట్ ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పొదెం క్రిష్ణ ప్రసాద్ పదవీ విమరణ సందర్భంగా ఆదివారం ఉదయం ప్రేమ్ నగర్ గట్టమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆదివాసీ సంఘాలు, ట్రైబల్ వెల్ఫేర్ టీచర్ యూనియన్ భాధ్యులు, ఆదివాసీ ఉపాధ్యాయులతో పాటు జిల్లాలోని వివిధ సంఘాల ఉపాధ్యాయులు వెంట రాగా ఆయన ర్యాలీగా వెళ్లి గట్టమ్మ తల్లిని దర్శించుకున్నారు.

## బాదితునికి ఆర్థిక సహాయం

ఏటూర్‌నాగారం బ్లడ్‌డోనర్స్ సహకారంతో 25వేలు అందించిన దాతలు

మంగపేట సెప్టెంబర్17, ప్రభాతవార్త



మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన కోరుకొప్పుల సత్యం గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాదపడుతూ లేవలేని పరిస్థితుల్లో ఉన్న ఈవిషయాన్ని తెలుసుకున్న ఏటూర్‌నాగారం బ్లెడ్ డోనేటర్స్ రూపాయలు 25వేలు ఆదివారం ఆయన కుటుంబానికి అందించారు. కమలాపురంలోని అల్లూరి సీతారామరాజు వీధిలో నివాసం ఉంటూ కేబుల్ ఆపరేటర్‌గా పని చేసే కోరుకొప్పుల సత్యం గత 3సంవత్సరాల క్రితం అనారోగ్యంతో బదపడుతూ ఇబ్బంది పడుతున్నాడు. అప్పటి నుండి నేటి వరకు మంచంలోనే లేవ లేని పరిస్థితుల్లో ఉన్నారు. ఉన్న పొలాన్ని అమ్ముకుని, దొరికిన దగ్గర లక్షలాది రూపాయలు అప్పులు చేసి వైద్యం చేయించారు. అయినా ఎటువంటి ఫలితం లేదు. నేడు ఇల్లు గడవలేని పరిస్థితి నెలకొంది వారి కుటుంబం చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. సత్యం భార్య గ్రామంలోని ఒప్రైవేట్ స్కూల్‌లో స్వీపర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న ఏటూర్‌నాగారం బ్లడ్ డోనర్స్ ఏటూర్‌నాగారం వారు దాతల సహాయంతో వచ్చిన రూపాయలు 25వేలు కమలాపురం సత్యం ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి గ్రామస్తులు చింతా సతీష్, పొలసాని శ్రీనివాసరెడ్డి, పిరంగి వెంకన్న, రాజమహేంద్ర చేతుల మీదుగా అందజేయడం జరిగిందని. ఏటూర్‌నాగారం బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్, ఎర్రమనేని సతీష్, తడక సుమన్, ఎండీ అజారుద్దిన్, మెరుగు హరీష్, బండపల్లి సంతోష్, విజయ భాస్కర్, కొయ్యల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరి సబకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ విజయభేరి మహాసభకు మండలం నుండి ఆ పార్టీ శ్రేణులు ఆదివారం అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విజయభేరి సభ నిర్వహిస్తుంది. ఇందుకు మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దయ్య రమేష్, తొప్పట రమేష్‌ల ఆధ్వర్యంలో తరలివెళ్లారు. వివిధ గ్రామాల నుండి బస్సులు వ్యాన్లలో తరలిరాగా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నాయకులు కార్యకర్తలు అభిమానులు సభకు తరలి వెళ్లారు.

## గణేష్ మండపాలకు అనుమతి తీసుకోవాలి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు పోలీసులు అనుమతి తీసుకోవాలని ఎస్ఐ తోట మహేందర్ పేర్కొన్నారు. ఈ నెల 18న వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసే భక్తులు నిర్వాహకులు వెబ్సైట్‌లో ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకుని పర్మిషన్ తీసుకొని గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకోవలిసిందిగా ఉందన్నారు. ఇందుకు పోలీస్‌పోర్టల్. టిఎస్‌పోలీస్. గౌట్, ఇన్ పై లింక్ చేసి భక్తులు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవలసింది ఉందన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం





**మహబూబాబాద్, సెప్టెంబర్17, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో ఆదివారం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ శశాంక అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాటి రాచరిక వ్యవస్థ నుండి తెలంగాణ సమాజం ప్రజాస్వామిక వ్యవస్థలోకి వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలందరు జాతీయ సమైక్యత భావాన్ని పెంపొందించుకోవలన్నారు. అనంతరం విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు నృత్యాలు చేశారు. ఈ వేడుకలను జెడ్పిచైర్మన్ ఆంగోతు బిందు, ఎంపి మాలోతు కవిత, జిల్లా ఎస్పి చంద్రమోహన్, ఎమ్మెల్యే బానోతన శంకర్‌నాయక్, జిల్లా అటవీశాఖ అధికారి రవికిరణ్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి తిలకించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ఫరీద్, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ సమైక్యత దినోత్స వేడుకలు



**మహాముత్తారం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

జాతీయ సమైక్య దినోత్సవం సందర్భంగా ఆదివారం మహాముత్తారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిపి రత్నం సుబద్ర జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు, సర్పంచ్ మండల లతా-రాజిరెడ్డి, ఎంపిఓ శ్రీనివాస్ రావు, ఏపిఓ కుమార స్వామి, పర్యవేక్షకుడు రమేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పాలేరుగా పనిచేస్తున్నా : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

### మోసం చేసే పార్టీలు కాంగ్రెస్,బిజేపిలు

### కాంగ్రెస్ సభకు ఏవ్వరు పోవడం లేదు,బలవంతంగా తరలింపు

### బిఆర్ఎస్‌పై చేస్తున్న మాయ మాటలు నమ్మొద్దు



**నెల్లికుదురు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**

మహబాద్ నియోజకవర్గ ప్రజలకు అనుక్షణం అందుబాటులో ఉండి పాలేరుగా పనిచేస్తున్న,నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నా, కేసిఅర్ సంక్షేమాలు గడపగడపు చేరుతున్నాయని రాబోవు ఎన్నికల్లో ప్రజల అశీర్వాదంతో మూడో సారి గెలిచి మానుకోట గడ్డపై గులాభి ఎగురవేయడానికి ప్రతి కార్యకర్త సిద్దంగా ఉండాలని స్ధానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేధిక భవనంలో కళ్యాణలక్ష్మి,షాదీ ముభారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కేసిఅర్ ముఖ్యమంత్రిగా దేశంలో ఎక్కడలేని విదంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుండటంతో ప్రతిపక్ష పార్టీలకు మింగుడు పడటం లేదన్నారు.అందుకు ప్రజలకు సేవలందిస్తున్న బిఅర్ఎస్ పార్టీపై ఇతరపార్టీలవారు చేస్తున్న మాయమాటలను నమ్మొదని సూచించారు.కాంగ్రెస్,బిజెపి పార్టీలు ఏది అమలు చేయాలన్న అయా పార్టీల పెద్దలు ఉండే డిల్లికి పోవాలన్నారు.కానీ బిఅర్ఎస్ పార్టీ ప్రజలకు ఏది అమలు చేయాలన్న ముఖ్యమంత్రి కేసిఅర్ మనవద్ద ఉండి ఆమలు చేస్తారన్నారు.ప్రజలు నిర్ణయించుకోవాలని డిల్లి పార్టీలు కావాలి,మన వద్దనే ఉండే మన బిఅర్ఎస్ పార్టీ కావాలో ఓటు వేసేముందు మీరే నిర్ణయించుకోవాలని సూచించారు.దళిత,బిసి బందులు,కళ్యాణలక్ష్మి,షాదీ ముభారక్,గృహలక్ష్మి ఏది మీకు కావలన్న నేను ఇక్కడినండే మంజూరి చేస్తామన్నారు.తెలంగాణలో ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమాలు పొందినవారు ఏవ్వరుకూడ నేడు కాంగ్రెసోళ్ళు హైద్రాబాద్‌లో పెట్టుకున్న సభకు పోవకపోవడంతో బలవంతంగా తరలిస్తున్నారన్నారు. ఏది ఏమైన బిఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ,రాబోవు ఎన్నికల్లో మానుకోట నియోజవర్గంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కే ఓటు వేసి గెలిపించుకోవాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

### పైరవిలు చేస్తున్నారని తెలిసింది,అలాంటివి మానుకోండి : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

ప్రభుత్వం పేదప్రజలకు ఉచితంగా అందచేస్తున్న గృహలక్ష్మి,దళితబంధు,బిసి బందులను కొంతమంది తమ ప్రయోజనాలకోసం నేను ఇప్పిస్తామని డబ్బులు వసులు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని,ఇలాంటి వాటితో ప్రజలను మోసం చేస్తున్న వారేవరైనా ఉంటే మానుకొవాలని లేకుండా జైలుపాలు కావాల్సి వస్తుందని హెచ్చరించారు.ప్రజలకు పథకాలను సృష్టించే ఇచ్చే వారు ముఖ్యమంత్రి కేసిఅర్,వాటిని ప్రజలకు పంచేవారు ఎమ్మెల్యే శంకర్‌శంకర్‌నాయక్ అంతేతప్ప ఎవ్వరికి ప్రజలు డబ్బులు ఇచ్చి మోసపొవద్దని,పేద ప్రజలకు తప్పనిసరి పథకాలు అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రాజు,జడ్పీటీసి శ్రీనివాస్‌రెడ్డి, రైతుబందు జిల్లా కన్వీనర్ బాలాజీ నాయక్, స్ధానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్ యాదవ్, ఎంపిటీసి, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షలు బత్తిని అనీల్‌గౌడ్, బీముడు, శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్ గుండ వెంకన్న, స్ధానిక ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యులు రహిమాన్, బిఅర్ఎస్ అధ్యక్ష, వర్కింగ్ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, యాసం రమేష్‌లతోపాటు వివిద గ్రామాల ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### స్కిల్ డెవలప్మెంట్ కోసం ప్రతి జిల్లాకు కార్మిక భవన్

### రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్



**హన్మకొండ,ప్రభాతవార్త**

కార్మికుల సంక్షేమానికి రాష్ట్రం ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్,పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు.అదివారం హన్మకొండ నగరంలో కారి ్మక భవన్ భూమి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఒకవైపు సంక్షేమం,మరొక వైపు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ సమాజంలో ఉన్నటువంటి పేదబడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు పరుస్తూ ప్రత్యేకించి భవన నిర్మాణ కార్మికుల కోసం అనేక పథకాలు చేపట్టినటువంటి ప్రభుత్వం దేశంలో ఉన్నది అంటే అది తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ ప్రతి ఏటా నిర్వహించే కార్మిక మాసోత్సవం సాధించిన ఘనత ఈ కార్మిక ఆత్మగౌరవ భవనాలు అని అన్నారు.కార్మికుల అభివృద్ధి కోసం కార్మిక భవనాలు నిర్మాణం చేస్తున్నామన్నారు.వరంగల్ జిల్లాలో ఉన్నటువంటి కార్మిక వర్గం అంతా కూడా కార్మికుల ఆత్మగౌరవ భవన నిరా ్మణం కావాలన్నారు. కారి ్మక భవన్ ఏర్పాటు చేయాలంటే కేవలం వరంగల్, హన్మకొండ జిల్లాలకే కాదుతెలంగాణ ప్రాంతమంతా కూడా ప్రతి జిల్లాకు కార్మిక భవన్ ఏర్పాటు చేయాలని చెప్పి మరి స్ధలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.భవన నిర్మాణానికి కూడా సరిపడా నిధులు తీసుకొచ్చే బాధ్యత నాదేనిని అన్నారు. కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి,కార్పొరేటర్లు మామిండ్ల రాజు,నెక్కొండ కవిత కిషన్,గుంటి రజిత శ్రీనివాస్,కార్మిక నాయకులు మల్లేశం,బిక్షపతి,రాజు,సాధిక్,సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## అమరధామంలో జెండా ఎగరవేసే హక్కు ఎమ్మెల్యేకు ఎక్కడిది : బిజెపి నేతల ప్రశ్న

**పరకాల, ప్రభాతవార్త**

బిజెపి పూలతో అలంకరించిన అమర గ్రామంలో జెండా ఎగరవేసే హక్కు ఎమ్మెల్యేకు ఎక్కడిదని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ప్రశ్నించారు.ఆదివారం తెలంగాణ విమోచన దినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శక్తిస్ధల్‌లోని మార్త బిక్షపతి,బస్‌స్టేషన్ సెంటర్‌లో మొలుగూరి బిక్షపతి,ఏబీవీపీ ఆధ్వర్యంలో డాక్టర్ సిరంగి సంతోష్,కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం అమరదామంలో అమరవీరుకు నివాళుర్పించారు.సందర్భంగా బిక్షపతి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం రాకముందుతెలంగాణ త్మ గౌరవమైన సెప్టెంబర్ 17న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని పలుమార్లు డిమాండ్ చేసిన ప్రస్తుత సీఎం కేసీఆర్ తెలంగాణ రావడంతోనే తెలంగాణ ఆత ్మగౌరవాన్ని పక్కకు పెట్టాడని విమర్శించారు.నిజాం వారసులకు తొత్తుగా మారి రాష్ట్ర విమోచన దినోత్సవాన్ని జరపకపోవడం బాధాకరమన్నారు.ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అమరవీరులకు నివాళులరి ్పంచడం సిగ్గు చేటు అన్నారు.ఎమ్మెల్యే కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేయాలి కాని ఏ మొఖం పెట్టుకొని అమరదామంలో ఎగరవేశారని ప్రశ్నించారు.ప్రజలను నీ టక్కర మాటలతో మోసం చేయకుండా తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. కార ్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్,రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కుక్కల విజయకుమార్,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు బాసాని సోమరాజు, సీనియర్ నాయకులు మారేడుగొండ భాస్కరాచారి,దుబాసి వెంకటస్వామి, పట్టణ కిసాన్‌మోర్చా అధ్యక్షులు ఆకుల రాంబాబు,ఆకుల రాజేందర్, ఆకుల శ్రీధర్,బండారి కృష్ణ,బలబద్ర రాజు, పున్నం అశోక్, చిలువేరు చిరంజీవి, బొచ్చు వరప్రసాద్ పాల్గొన్నారు.

